17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
గురువారం | 25 జనవరి 2024 | పేజీలు 14

మఠం భూముల్లో..

ట్రస్ట్ పీఠాధిపతి వద్దకు శిష్యులుగా చేరుకుని అక్రమాలు...

# భూ 'గద్ద'లు !!





ఆక్రమణదారులకు అండగా అధికార పార్టీ ఓ బీసీ నేత

కథనం-1

ఇది ఓ ప్రసిద్ధ దేవాలయ ట్రస్ట్ భూముల వ్యవహారం

- రూ. కోట్లు విలువైన భూములను మింగేస్తున్నారూ
- ధార్మిక సంస్థలు, దేవాదాయ శాఖ మౌనం వెనుక అనుమానాలు?
- పెద్ద మొత్తంలో ధనం చేతులు మారిన వైనం
- తెర వెనుక ఓ కర్ణాటక మంత్రి పేరు ప్రచారంలో..

రాఘవేంద్ర రాఘవేంద్ర రక్షమామ్.. రాఘవేంద్ర రాఘవేంద్ర పాహిమామ్. ఎందరికో ప్రీతిపాత్రమైన ఆ దేవుని ఆస్తులపై కొందరు కన్నేశారు.రూ. కోట్లు విలువైన ట్రస్ట్ భూములను మింగేయడమే లక్ష్యంగా ఆ పీఠాధిపతి వద్దకు శిష్యులుగా ఓబీసీ నేత, ఓ కర్ణాటక మంత్రి అనుచర గణాన్ని పంపి భూ అక్రమాలకు తెరలేపినట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం.

పుట్టపర్తి టౌన్, మేజర్ న్యూస్ :

03



రోడ్ల మరమ్మతులపై

## ఏమి చెప్పరేం..?

- ఆర్అండ్బి ఎస్ఈని కలిసిన గోనుగుంట్ల సూర్యనారాయణ
- వారంలోగా నిర్ణయం చెబుతామన్న ఎస్.ఈ
- లేని పక్షంలో రోడ్ల రిపేర్లను మొదలు పెడతా..
- స్పష్టం చేసిన గోనుగుంట్ల

ధర్మవరం మేజర్ న్యూస్ : ధర్మవరం పట్టణ రోడ్లు గుంతల మయంగా మారడంతో అక్కడి ప్రజలు నరకయాతన అనుభవి స్తున్నారు. నాలుగున్నర ఏళ్లుగా పట్టణంలో రోడ్లపై గంపెడు మట్టి కూడా వేసిన పాపాన పోలేదు... ప్రతిరోజు గుంతల రోడ్లపై ప్రయాణిస్తున్న ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు... కొన్ని రోజులుగా ఈ విషయంపై ఆర్అండ్బి అధికారులను సంప్రది స్తున్నా స్పందన లేదు. ఆ రోడ్లను మీరు రిపేరు చేయించకపోతే తానే స్వయంగా రంగంలోకి దిగి సొంత ఖర్చులతో వాటిని రిపే రు చేస్తాం..అని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్య నారాయణ రోడ్లు భవనాల శాఖ ఎస్ఈ ఓబుల రెడ్డికి స్పష్టం చేశారు. బుధవారం ఆయన అనంతపురంలోని ఎస్ ఈ ని కలిసి నివేదించారు. వారం రోజులు లోపు పనులు మొదలు పెట్టాలని అల్టిమేటం ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడా రు. ధర్మవరం పట్టణ రోడ్ల మరమ్మతులపై ఆర్అండ్బి ఎస్ ఈ వారం రోజులు గడువు కోరారన్నారు. అప్పటికి వారు రోడ్లు రిపేరు చేయకపోతే ఆ తరువాత తన సొంత ఖర్చులతో రిపేర్లను మొదలు పెడతానని గోనుగుంట్ల స్పష్టం చేశారు.

మిగతా 03 ▸▸

ప్రథమ చికిత్స కేంద్రాలు కాదు..

## ప్రమాద కేంద్రాలు

- రోగుల ప్రాణాలతో చెలగాటమంటే ఇదేనేమో!
- వృత్తికి మించి ఓ ఆర్ఎంపి వైద్య పరీక్షలు
- చేయాల్సింది ప్రథమ చికిత్స... చేసేది ఎంబీబీఎస్ వైద్యం
- వైద్యం వికటిస్తే పరిస్థితి ఏమిటో?
- ఆర్ఎంపీల వైద్యంపై కరువైన పర్యవేక్షణ



బత్తలపల్లి మేజర్ న్యూస్ : అకస్మాత్తుగా జరిగే చిన్న చిన్న ప్రమాదాలు దగ్గు, పడిశం, జ్వరం వంటివి సంభవిస్తే స్థానికంగా ఉండే ఆర్ఎంపి లు ప్రథమ చికిత్స నిర్వహించి అనంతరం మెరుగైన వైద్యానికి పంపించాల్సిన ప్రథమ కర్తవ్యం వారిది. ఇది ఆర్ఎంపి వైద్యుల చేయాల్సిన విధులు. అంతకుమించి వైద్య పరీక్షలు నిర్వహించడానికి వారికి ఎటువంటి అర్హత, అధికారం ఉండదు. వాటిని అతిక్రమించి వైద్య పరీక్షలు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు. అయితే కొందరు ఆర్ఎంపీలు తమకిచ్చిన బాధ్యతలను విధులను తుంగలో తొక్కి డాక్టర్ల అవతారం ఎత్తి రోగుల ప్రాణాలతో చెలగాటమా డుతున్నారు. కాసుల కోసం కక్కుర్తి పడిన కొందరు

మిగతా 02 ▸▸



పరిటాల రవి ఒక వ్యక్తి కాదు..

## ఆయన ఒక శక్తి...

- భూమి ఉన్నంత వరకు పరిటాల రవిని మర్చిపోరు.. పరిటాల సునీత...
- విమర్శలు, నీచపు పాటలతో ఆయన స్థాయిని తగ్గించలేరు...
- పరిటాల రవి స్ఫూర్తి, ఆత్మనే మమ్మల్ని నడిపిస్తోంది.. శ్రీరామ్...
- వెంకటాపురంలో భారీ స్థాయిలో పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి....
- జనసంద్రంగా మారిన వెంకటాపురం...
- కాలువ శ్రీనివాసులు, పల్లె రఘునాథ్ రెడ్డి, పార్థసారథి ,తిప్పేస్వామి, ఈరన్న ,సవితమ్మ హాజరు...వేలాది మందికి అన్నదానం...

రామగిరి మేజర్ న్యూస్: మాజీ మంత్రి, దివంగత నేత పరిటాల రవీంద్ర ఒక గొప్ప వ్యక్తి మాత్రమే కాదని..

మిగతా 04 ▸▸

## నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం

జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ : ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవంను నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన ఓటు హక్కుపైనా, ప్రజా స్వామ్య వ్యవస్థపైనా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జాతీయ ఓటర్ల దినోత్సనాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం ఉదయం 10:30 గంటలకు నిర్వహించే జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి.. ఎంపీపీ వెంకటనారాయణ

### సర్వేసభ్య సమావేశంలో కరెంటు నీటి సమస్యపై ఆరా



**గార్లదిన్నె మేజర్ న్యూస్** :మండలంలోని అధికారులు వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు అందిస్తూ సమయపాలన పాటించాలని ఎంపీపీ వెంకట్ నారాయణ పేర్కొన్నారు . బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సర్వసభ్య సమావేశానికి సబా ధ్యక్షులుగా హాజరై పలు సూచనలు అందించారు. వివిధ శాఖ అధికారులతో పలు అంశాలపై చర్చించారు. ఆ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందరికీ అందే విధంగా కులాలకు మతాలకు పార్టీలకు వర్గాలకు అతీతంగా పని చేయాలని కోరారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ను, అభివృద్ధి పథకాలను ప్రజలకు తీసుకొని వెళ్లి ప్రజలను చైతన్యం చేయవలసిందిగా కోరారు ప్రజా సమస్యలపై నిరంతరం అధికారుల కృషి చేయాలన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో విజయభాస్కర్ , తాసిల్దార్ ఉషారాణి, వైస్ ఎంపీపీ కొంచెం రామ్మోహన్ రెడ్డి, ఎంపీటీసీ కురుబ రామచంద్ర, బ్యాళ్ల బచ్చలన్న, మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్, పశు వైద్యాధి కారి రమేష్ ఈ ఓ ఆర్ డి వెంకట లక్ష్మమ్మ, వివిధ శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యాసంస్థలలో క్యాట్ విజయోత్సవ ప్రభంజనం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం జోన్ పరిధిలో శ్రీ చైతన్య విద్యాసంస్థలలో డిసెంబర్లో నిర్వహించిన క్యాట్ లెవెల్ 2 పరీక్షల్లో విద్యార్థులు విజయదుందుభిని మోగించారు. ఈ సందర్భంగా బుధవారం విద్యార్థులందరినీ ఏజీఎం సుబ్బారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. వీరి లో క్యాష్ ప్రైజ్ విన్నర్స్ 69 మంది విద్యార్థులు. వీరిలో 3000 రూపాయలను టీ చైత్ర ఎం ప్రేరణ జె రోహిత్ 2000 రూపాయలను డి నిత్యశ్రీ వెయ్యి రూపాయలను 65 మంది విద్యార్థులు సాధించారు. వీరితోపాటు 1277 మంది విద్యార్థులకు మెడల్స్ మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఇంతటి విజయాన్ని సాధించినవిద్యార్థులను ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయ బృందాన్ని ఏజీఎం సుబ్బారెడ్డి ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ , వైస్ ప్రిన్సిపల్స్, డీన్లు , సి బ్యాచ్ ఇంచార్జులు, కోఆర్డినేటర్ , ఉపాధ్యాయ బృందం ,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలికా దినోత్సవం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ మండలం రుద్రంపేటలోని జెడ్పీహైస్కూలులో బుధవారం ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. హెచ్ఎం సుమంగళి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు వి.ఝాన్సీ రాణి, జి.లీలావతి, డి.జయశ్రీ, వి.భారతి ముఖ్య అతిథులుగా హాజరై బాలికా దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. బాలికల పట్ల వివక్ష చూపరాదన్నారు. బాలురు, బాలికలు ఇద్దరూ సమానమేనని చెప్పారు. బాలికలను చదివించి మంచి ప్రయోజకులను చేయాలన్నారు. బాలిక చదువు కుటుంబానికే వెలుగు అని పేర్కొన్నారు. ప్రస్తుతం అబ్బాయిలకు దీటుగా అమ్మాయిలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందించే అవకాశాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలోని అంగన్వాడీల ద్వారా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. బాలికల విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. కూతుళ్లను రక్షించడంతో పాటు బాగా చదివించాలని పిలుపునిచ్చారు.

## జిల్లా గిరిజన సంక్షేమ అధికారి బాధ్యతల స్వీకరణ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా గిరిజన సంక్షేమ అధికారిగా వి. రామాంజనేయులు బుధవారం బాధ్య తలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన రామాంజనేయులకు అధికారులు, ఉద్యోగులు పుష్ప గుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. రామాంజనేయులు సత్యసాయి జిల్లా డిడబ్ల్యూఎంఏ పీడీగా పని చేస్తూ డిప్యూటేషన్ పై జిల్లా గిరిజన సంక్షేమ అధికారిగా బాధ్యతలు చేపట్టారు.

## జిల్లా పోటీలకు కుందుర్పి ఖోఖో టీం

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయి క్రీడా పోటీలకు కుందుర్పి ఎంపికైనట్లు ఎంపీడీవో లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని యువకుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని బయటికి తీసేందుకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర పోటీలలో కుందుర్పి కోకో టీం జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. బుధవారం ఆడదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి క్రీడలలో ప్రకృతి చిట్టి పై విజయం సాధించిన కుందుర్పి కోకో టీం జిల్లాస్థాయికి చేరుకొంది. షటిల్ బ్యాడ్మింటన్ నందు మంజునాథ్, దిలీప్ కుమార్ రన్నరప్గా నిలిచారు. కుందుర్పి వాలీబాల్, కబ్బడి టీంలో తాలూకా ఫైనల్ కు చేరాయన్నారు. యువకులు విజయం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.



## భోగేశ్వర స్వామి గుడి పునర్నిర్మాణం

### ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి చేతులు మీదుగా భూమి పూజ

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి భోగేశ్వర స్వామి దేవాలయం కోసం ఎన్నికల సమయంలో నేను ఎమ్మెల్యే అయినా తర్వాత గుడి అభివృద్ధి కోసం లో చెప్పాడు మాట తప్పకుండా శ్రీ భోగేశ్వర స్వామి గుడి పుణ్య నిర్మాణం కోసం దేవాదాయ శాఖ నుండి కోటి రూపాయలు శాంక్షన్ సేవించారు వీటితోపాటు ఐదు కోట్ల విలువ చేసే సీసీ రోడ్లు కూడా భూమి పూజ చేశారు ఎమ్మెల్యే వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ఈ ఆలయం నేను చిన్నప్పటి నుండి చూస్తూనే ఉన్నాను వచ్చినప్పుడల్లా ఏదో ఒకటి గుడికి చేయాలనే సంకల్పంతోనే కంకణం కట్టుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో ఒకటికి రెండుసార్లు చెప్పించి ఈ దేవాలయానికి పున్న నిర్మాణం కోసం డబ్బులు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు ఎందుకంటే ఇక్కడ ఉన్న దేవాలయం ఎక్కడ గాని ఇటువంటి విగ్రహం లేదు ఇలాంటి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తే మనకు మన నియోజకవర్గ అభివృద్ధి చెందటానికి అన్ని విధాలా భగవంతుడు సహకరిస్తారనారు. అతి త్వరలో మరల అధికారం చేపట్టిన తర్వాత ఈ గుడికి ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు కూడా చేయడానికి వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఆలయ అధికారి కృష్ణయ్య కమిటీ చైర్మన్ మురళీధర్ గుప్తా, ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి, ప్రజా నాయకుడు కత్రిమల చెన్నకేశవరెడ్డి, ఎద్దులపల్లి దిలీప్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, బైపరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆవుల నాగేశ్వర్రెడ్డి, సర్పంచులు చంద్రశేఖర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, నరసింహా, కన్వీనర్లు జోజోడే కుమార్, పాలెం కొండాపురం సునీల్ రెడ్డి, ఎంపీడీవో ప్రభాకర్, నీలురు రమణారెడ్డి, చుక్కల సూరి, మహేశ్వర్ రెడ్డి, వెంకట్ గుప్తా, సురేంద్ర, ఓబులేష్, శివ, లాలేప్ప, బోరు పుల్లయ్య, నాగార్జున, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రథమ చికిత్స కేంద్రాలు కాదు..
# ప్రమాద కేంద్రాలు

మొదటి పేజీ తరువాయి

ఆర్ఎంపీలు డాక్టర్లు అవతారం ఎత్తి ఇష్టానుసారం వ్యవహరిస్తూ రోగుల నుంచి పెద్ద ఎత్తున దోచుకుంటూ ఆ వృత్తికే కళంకం తీసుకొస్తున్నారు. ఏకంగా క్లినిక్‌లు ఏర్పాటు చేసి రోగులను అడ్మిట్ చేసుకొని డాక్టర్ల తరహాలో సెలైన్ లెక్కించి ఇంజక్షన్లు వేస్తూ టాబ్లెట్స్ కూడా రాసిస్తూ తన వృత్తికి మించి వైద్య పరీక్షలకు సాహసిస్తున్నారు. మండల కేంద్రమైన బత్తలపల్లి లో ఓ ఆర్ ఎం పి వైద్యుడు పెద్ద డాక్టర్ అవతారమెత్తి సకల చికిత్సలు నిర్వహిస్తూ నిర్బంధనలకు తూట్లు పొడుస్తున్నాడు. కాసుల కోసం కక్కుర్తి పడుతున్న ఆ వైద్యుని చికిత్సల వల్ల దురదృష్టవశాత్తు ఆ వైద్యం వికటిస్తే వాటి వల్ల కలిగే నష్టాన్ని ఎవరు భరిస్తారన్నది పలువురిని ఆందోళనకు గురిచేస్తోంది.

### స్థాయికి మించి వైద్య పరీక్షలు..

మండల కేంద్రమైన బత్తలపల్లిలో తాడిపత్రి రోడులో ఓ ఆర్ఎంపి కొన్నేళ్ల క్రితం ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇతను ఎంబిబిఎస్ డాక్టర్‌తరహాలో వైద్య పరీక్షలు నిర్వహిస్తూ పలువురిని నివ్వెరపరుస్తున్నారు. ఏకంగా క్లినిక్ ఏర్పాటు చేయడమే కాకుండా అందులో సెలైన్ ఎక్కించడానికి బెడ్లు ఇంజక్షన్ వాడటానికి ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ ఆర్ఎంపీ వైద్యుని నిర్వాకం చూస్తున్న పలువురు కొందరు ఈ మాత్రానికి కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఎంబిబిఎస్, ఎండి, వంటి చదువులు చదవాలా అంటూఆశ్చర్యపోయే పరిస్థితి అక్కడ నెలకొంది. వృత్తికి మించి ఆ ఆర్ఎంపీ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న చర్యలు తీసుకునే వారే కరువయ్యారు. ఈ ఆర్ఎంపి నిర్వాకం వల్ల వైద్య వికటిస్తే పరిస్థితి ఏమిటన్న కూడా వీటిని పర్యవేక్షించే అధికారులకు తెలియకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించక మానదు. ఇలాంటి పర్యవేక్షణ లేని అధికారులు ఉన్నంతవరకు ఇలాంటి ఆర్ఎంపీలు ఇలాంటి సాహసానికి మించి వైద్యం కొనసాగిస్తూనే ఉంటారు.

### వైద్య వికటిస్తే పరిస్థితి ఏమిటి..

ఒక్కొక్కసారి ఎంబీబీఎస్ ఎండీలు చదివిన డాక్టర్లే రోగి, రోగాన్ని పసిగట్టలేక తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి కూడా అక్కడక్కడ చూస్తుంటాము. అలాంటప్పుడు ఒక మందు ఇవ్వాల్సి ఉండగా మరో మందుఇవ్వడం వల్ల వైద్యం వికటించి ఇబ్బందులు పడే పరిస్థితి ఉంటుంది. ఏదో చిన్నపాటి చదువు చదివి ప్రథమచికిత్స వరకు ఎలా చేయాలో అంతవరకే నేర్చుకున్న ఈ ఆర్ఎంపీలు శక్తికిమించి వైద్యం చేయడానికి సాహసించడంతో పలు ప్రమాదాలకు హేతువవుతున్నారు. ఈ ఆర్ఎంపీ మరో ఇద్దరు ముగ్గురు అసిస్టెంట్లను కూడా ఏర్పాటు చేసుకొని వృత్తికే కళంకం తీసుకొస్తున్నారు. ఇప్పటికే అప్పుడప్పుడు ఆర్ఎంపీ వైద్యం వల్ల వికటించి రోగులు ప్రాణాలు కూడా పోగొట్టుకుంటున్న విషయాన్ని తెలిసిన అదేమి తెలియదు అన్నట్లు తమ పని తాను చేసుకుంటూ రోగుల ప్రాణాలతో చెలగాడమాడుతున్నారు.

### కరువైన పర్యవేక్షణ..

ఆర్ఎంపీ వైద్యులు నిర్వహించే ప్రథమ చికిత్స కేంద్రాలపై పర్యవేక్షణ పూర్తిగా కొరవడుతోంది. తరచూ ఆయా జిల్లా వైద్యాధికారులు తనిఖీలు నిర్వహిస్తూ ఉంటే ఇటువంటి వాటికి ఫుల్ స్టాప్ పడే పరిస్థితి ఉండేది. కానీ అధికారుల పర్యవేక్షణ కానరాక పోవడంతో ఇలాంటి ఆర్ఎంపీ వైద్యులు డాక్టర్ల అవతారం ఎత్తుతూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతూనే ఉంటారు. భవిష్యత్తులో జరిగే దుష్పరిణామాలకు అధికారులు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇప్పటికైనా వైద్యాధికారులు అటు ఆర్ఎంపీల వైద్యం పైన గాని ఇటు మెడికల్ స్టోర్లు జరుగుతున్న అధిక ధరలపైన ఎప్పటి కప్పుడు చర్యలు తీసుకుంటే రోగులకు కొంతమేర ఉపయోగపడిన వారు అవుతారని పలువురు అభిప్రాయంవ్యక్తం చేస్తున్నారు. వైద్యాధికారులు తమ బాధ్యతలను ఎప్పుడు నెరవేరుస్తారోవేచి చూడాలి మరి.

## జూనియర్ బాలికల,సబ్ జూనియర్ బాలుర హాకీ జట్ల ఎంపిక పోటీలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఈనెల 28న ఆదివారం ఉదయం 9 గంటలకు ధర్మవరం హైస్కూల్ గ్రౌండ్ లో సత్యసాయి జిల్లా జూనియర్ బాలికల,సబ్ జూనియర్ బాలుర హాకీ జట్ల ఎంపికలు జరుగునని హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్,హాకీ శ్రీసత్యసాయి జిల్లా అసోసియేషన్ సెక్రటరీ బి. సూర్యప్రకాష్ బుధవారం ఒక ప్రకటనలు తెలియజేశారు. ఇక్కడ ఎంపికైన సబ్ జూనియర్ బాలుర జట్టు ,హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10 వ తేదీ నుండి 12వ తేదీ వరకు కర్నూల్ లో జరుగు 14 వ రాష్ట్ర స్థాయి బాలుర సబ్ జూనియర్ హాకీ పోటీల్లో పాల్గొంటుందని ,జూనియర్ బాలికల హాకీ జట్టు హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి 11 వరకు శ్రీకాకుళం లో జరుగు 14 వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల హాకీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు .ఈ ఎంపిక పోటీలలో పాల్గొనే సబ్ జూనియర్ క్రీడాకారులు 01-01-2008 తర్వాత జన్మించి ఉండాలని . జూనియర్ క్రీడాకారులు 01-01-2005 తర్వాత జన్మించి ఉండాలని ,క్రీడాకారులు తమవెంట ఆధార్ కార్డ్,బర్త్ సర్టిఫికెట్ తీసుకురావాలని ఒక ప్రకటనలో తెలియజేసారు.

## తాగునీటి సమస్య పరిష్కరించరా?

### కేంద్రం నిధులు ఏమైనట్టు - బిజెపి నేత వెంకటేష్

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండలంలో అనేక గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వాటిని పరిష్కరించడంలో అటు సర్పంచులు, ఇటు అధికారులు విఫలమయ్యారని భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు సజ్జలవెంకటేష్ పేర్కొన్నారు. మండల కేంద్రంతో పాటు బసాపురం, ఎర్రగుంట, నాగేపల్లి తోపాటు అనేక గ్రామాలలో తాగునీటి సమస్య విలయ తాండవం చేస్తుందని ఎండాకాలం సమీపిస్తుండడంతో ఈ సమస్య జటిలంగా తయారుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలందరికీ తాగునీరు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి నల్లద్వారా నీళ్ళు అందించేందుకు మండలానికి లక్షలాది రూపాయలు నిధులు వచ్చినప్పటికీ స్థానిక అధికారులు, ప్రజాప్రతిని నిర్లక్ష్యంతో వాటిని ఉపయోగించుకొక పోవటం బాధాకరమన్నారు. ఇకపై అధికారం నిర్లక్ష్యంచేస్తే బిజెపి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.



# రోడ్ల మరమ్మతులపై ఏమి చెప్పరేం..?

మొదటి పేజీ తరువాయి

ధర్మవరం పట్టణంలోని రోడ్లు నరక కూపాలుగా మారాయన్నారు. ధర్మవరం పట్టణంలో 1,50,000 మంది ప్రజలు నివసిస్తున్నారని,. పట్టణంలో ఏదో ఒకచోట రోడ్లపై ప్రయాణిస్తున్న ప్రజలు ప్రమాదాల బారిన పడి గాయాలపాలై ఆసుపత్రి పాలవుతున్నారని అన్నారు. ఇదివరకే ధర్మవరం ఆర్అండ్బి అధికారులను కలిసి నివేదించినట్లు చెప్పారు. అయినప్పటికీ అక్కడి అధికారుల్లో చలనం కనిపించలేదన్నారు. వారం రోజుల్లో అధికారులు పనులు ప్రారంభించని పక్షంలో తానే రోడ్లపై పడ్డ గుంతలను తారుతో రిపేర్లు చేసే పని మొదలు పెడతానని గోనుగుంట్ల ప్రకటించారు. 2014,-19 మధ్యకాలంలో చంద్రబాబు నాయుడు, కేంద్ర ప్రభుత్వం సహకారంతో ధర్మవరం నియోజకవర్గంలో 380 కిలోమీటర్ల మేర మట్టి రోడ్లను తారు రోడ్లుగా నిర్మించడం జరిగిందన్నారు.

### అభివృద్ధి అన్న పదానికి పాతర వేసిన ఎమ్మెల్యే

ధర్మవరం వైసీపీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అభివృద్ధి అన్న పదానికి పాతర వేసి అతను ఆర్థికంగా అభివృద్ధి చెందాడన్నారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ధర్మవరం ఎమ్మెల్యే అక్రమంగా నాలుగువేల కోట్ల రూపాయలు సంపాదించు కున్నాడని ధ్వజమెత్తారు. ధర్మవరం ప్రజలను ఒక రాబందు లాగా పీల్చి పిప్పి చేసి వేలకోట్లు సంపాదించాడని విమర్శించారు. పంచ భూతాలను సైతం వదలకుండా దోపిడీకి తెగబడ్డాడని విరుచుకుపడ్డారు.

ధర్మవరం చెరువులోని 45 ఎకరాలను కబ్జా చేసి గుర్రాల కోట, అధునాతన భవంతులను నిర్మించాడన్నారు. ఆ ప్రాంతాన్ని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చాడని దుయ్యబట్టారు. మరో 100 ఎకరాలు చెరువు స్థలాన్ని కొల్లగొట్టేందుకు సిద్ధపడ్డాడని అయితే దాన్ని అడ్డుకోవడం జరిగిందన్నారు. నేషనల్ గ్రీనరీ ట్రిబ్యునల్ (ఎన్.జి.టి)కి ఈ దందా వ్యవహారంపై ఫిర్యాదు చేశామన్నారు. ఈ మేరకు ఎన్జిటి విచారణ జరుపుతోందని, అధికారులు ఎవరైనా ఎన్జిటి అధికారులకు తప్పుడు నివేదిక ఇస్తే భవిష్యత్తులో వారు తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. జైలు పాలు కాక తప్పదని స్పష్టం చేశారు.

### లక్ష మెజారిటీతో గెలుస్తా : గోనుగుంట్ల

త్వరలో జరగబోయే సార్వత్రిక లక్ష ఓట్ల ఎన్నికల్లో మెజారిటీతో తాను గెలవబోతున్నానని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పేర్కొన్నారు. తాను పోటీ చేయడం ఖాయమని గెలవడం కూడా ఖాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పరమేష్, చిలకం సూర్యనారాయణ రెడ్డి, గౌట్లూరు చంద్ర, మార్కెట్ రహీం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మఠం భూముల్లో.. భూ 'గద్దలు!!

మొదటి పేజీ తరువాయి

ఈ వ్యవహారంలో పలువురు ముఖ్యులకు పెద్ద మొత్తంలో ధనం చేతులు మారినట్లు తెలిసింది. అత్యంత విలువైన ఆ దేవుని మఠానికి చెందిన స్థలాలు బహిరంగంగా మార్కెట్లో క్రయవిక్రయాలు జరుగుతున్నా రక్షించాల్సిన దేవాదాయ శాఖ, ప్రతిఘటించాల్సిన ధార్మిక సంస్థలు మౌనంగా ఉండడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కళ్లెదుటే ఇంత జరుగుతున్న ప్రభుత్వ పెద్దలు, జిల్లా ఉన్నత అధికారులు సైతం తమకు ఈ భూముల వ్యవహారం ఏమీ తెలియదు అన్నట్లుగా గుడ్లు మిటకరించి చూస్తూ ఉండడం పై పలువురు స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### మరిన్ని వివరాలను పరిశీలిస్తే...

కర్నూలు జిల్లా కు సంబంధించిన ఆ మఠంకు సంబంధించి హిందూపురంలో ఓ చోట సుమారు రూ.15కోట్ల విలువ చేసే భూమిని ప్రైవేట్ వ్యక్తులకు అమ్మకంపై దుమారం చెలరేగుతోంది. దాతలు ఇచ్చిన ఆస్తులను బహిరంగంగా మార్కెట్లో అమ్మకాలు జరుగుతుండడంపై పలువురు భక్తాదుల ఆగ్రహంతో ఉన్నారు. ఈ ఆస్తులు అమ్మకం ఎందరో మనోభావాలు దెబ్బతినేలా ఉన్నాయని ట్రస్టీగా ఉన్న పెద్దలు మఠం ఆస్తులను సంరక్షించాల్సింది పోయి భుజించడం ఎంతో పాపం అంటున్నారు. ఇప్పటికే విలువైన ఆస్తులను కొన్నిచోట్ల విక్రయాలు జరిపి కోట్ల రూపాయలు ఆర్జించినట్లు సమాచారం. నేర చరిత్ర కలిగిన ఓ ఘనుడు పీఠాధిపతికి ప్రియతమ శిష్యుడని చెప్పుకుంటూ నా మాటే స్వామి మాట. నేను చెప్పిందే వేదం అంటూ మఠం వ్యవహారాలను నడిపిస్తూ దేవాలయ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని పలువురు నిజ భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హిందూపురంలోని బాలాజీ కళాశాల సమీపంలో పైప్ లైన్ రోడ్డులో గల ఆ మఠానికి చెందిన విలువైన స్థలాలు అడ్డుగోలుగా విక్రయాలు జరిపి రూ, కోట్లు అక్రమంగా సంపాదించుకున్నారని తెలిసింది. ఇందులో స్వామీజీకీ, దేవాలయ పెద్దలకు పెద్ద ఎత్తున ముడుపులు చెల్లించినట్లు సమాచారం. ఈ విషయాన్ని పాత నేరస్తుడు అయినా స్వామి శిష్యుడిగా ఉన్న అతనే బహిరంగంగా పలువురు వద్ద ప్రస్తావించారని తెలిసింది. ఆ పీఠాధిపతి కి తాను ఏమి చెబితే అదే అన్నట్లుగా ఈ నేర చరిత్ర కలిగిన వ్యక్తి వ్యవహార శైలి తయారైం దని, ఈ తంతు చూస్తూ నిజమైన శిష్యులు తల్లడిల్లుతున్నారని సమాచారం. ఓ రెండు ఎకరాల భూమి ఒకచోట రూ. 4కోట్లకు మాత్రమే ఒప్పందం కుదుర్చుకొని అనంతరం రూ. 8కోట్లకు పైగా బేరానికి విక్రయం జరిపినట్లు తెలుస్తోంది. ఇందుకు ముందస్తుగా మొత్తం మీద నాలుగో వంతుగా రూ. 2కోట్లు విక్రయదారులు చెల్లించగ మఠానికి కేవలం రూ. 1కోటి చెల్లించి మిగతా కోటి ఇతగాడు మింగేశాడనీ తెలిసింది. రిజిస్ట్రేషన్ సమయం దగ్గర పడటంతో విక్రయదారులు తొందరపెడుతుంటే ఇందుకు సాకులు చెబుతూ కాలం నెట్టుకుంటూ వస్తుండటంతో కొనుగోలు దారులు అయోమయంలో పడ్డారని సమాచారం. ఈ వ్యవహారంలో ఓ ఆర్య వైశ్యుడితో కలసి మరో ఇద్దరు మధ్యవర్తులుగా ఉన్నారనీ ఈ ఇద్దరికీ వచ్చిన లాభంలో పీఠాధిపతికి, దేవాలయ పెద్దలకు సగం వాటా పోగా మిగిలినది మనం ముగ్గురం కలసి పంచుకుందాం అని చెప్పుకొస్తు చివరికి పైసా కూడా వారిద్దరికీ ఇవ్వకపోవడంతో వారిరువురూ తమ భాధను తోటి మిత్రులతో చెప్పుకొని విలపించి నట్లు తెలిసింది. ఈ విషయం ఆనోట ఈనోటా పడి చివరకు 'నేటి దినపత్రిక సూర్య మేజర్ న్యూస్'కు తెలియడంతో ఆ వివరాలు కూపీ లాగగా ఇలా కొన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి..

### పీఠాధిపతికి అందుబాటులో ఉంటూ...

నేర చరిత్ర కలిగిన ఈ ఘనుడు చిన్నగా ఆ ట్రస్ట్ పీఠాధిపతి వద్దకు చేరుకున్నాడనీ,అక్కడ ఆయనతో నమ్మకస్తునిగా పేరు తెచ్చుకొని పీఠాధిపతికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పీఠాధిపతి చుట్టూ వున్న వారికి సెల్ ఫోన్లు, ఖర్చులకు నగదు ఇస్తూ వారందరినీ ఇతగాని గుప్పిట్లో పెట్టుకొన్నట్లు సమాచారం. ఈ క్రమంలో పెద్ద ఎత్తున మఠం ఆస్తులను క్రయ విక్రయాలు జరిపినట్లు తెలుస్తోంది. మఠంకు సంబంధించి ఎలాంటి భూమి కొనుగోలు చేయాలన్నా, లీజుకు తీసుకున్న ఇతగాడికి గుడ్ విల్ కింద లక్షలాది రూపాయలు ముట్టజెప్పల్సిందేనటా... అసలు నేర చరిత్ర కల్గిన ఇతన్ని పీఠాధిపతి చేరదీయడంలో ఆంతర్యమేమిటి..? ఈ ట్రస్ట్ కు సంబంధించి మరిన్ని భూ అక్రమాలు, పలు గలీజ్ వ్యవహారాలు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారంతో మరో కథనంతో మీ ముందుకు మీ మేజర్ న్యూస్.

# గ్రామ దేవత జాతరలో పాల్గొన్న బండి కిష్టప్ప

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** గ్రామ దేవత కొల్లాపూరమ్మ గురుదేవత జాతరలో రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షు నాయకులు బండి క్రిష్టప్ప, ఆ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. బుధవారం రాయదుర్గం మండలం బొమ్మక్క పల్లి గ్రామంలో జరిగిన గ్రామ దేవత కొల్లాపరమ్మ ఊరుదేవర కార్యక్రమంలో ఆ సేవాసమితి ఉపాధ్యక్షులు మలకన్న, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఆ గ్రామ బండి సైన్యం యువకులు పాలయ్య, బోయపాటి ప్రకాష్, వంశి, ప్రవీణ్, పవన్, ఈశ్వర్ ల ఆహ్వానం మేరకు అమ్మవారి పూజలో పాల్గొని కార్యక్రమాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి సభ్యులు సిద్ధలింగప్ప, తిప్పేస్వామి, మిత్రులు రాయదుర్గం సబ్ రిజిస్టర్ శ్రీనివాసులు, సురేశ్ ఆచారి, రామాంజినేయులు, అనిల్, న్యాయవాది రఘునాయక్, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, భీమరాజులు, బండి నాగరాజు పాల్గొన్నారు.



# విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన.. పట్టించుకోని విద్యాశాఖ

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని కమలపాడు గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడు రోజులుగా విద్యార్థులకు చేతులకు దద్దులు రావడం, దురద పెట్టడంతో విద్యార్థులు తల్లి దండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం అవి ఎక్కువ కావడంతో ఒక విద్యార్థికి అస్వస్థకు గుడికి అవడం గ్రామస్తులంతా ఆందోళనతో మిగతా విద్యార్థులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వచ్చారు అక్కడ వైద్యులు పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా సంపులో నీరు అపరిశుభ్రత వల్ల విద్యార్థులు మట్టిలో ఆడుకోవడం వల్ల ఈ ఇన్ఫెక్షన్ రావడం జరిగిందని వారు తెలిపారు. అయితే కమలపాడు గ్రామస్తులు మాత్రం కనీసం విద్యార్థులకు ఇలా ఉంటే ప్రధానోపాధ్యాయులు ఉషారాణి ఇంట్లో కూర్చొని టీవీ చూడడం ఏంటని వారు ఆవేశం వ్యక్తం చేశారు. స్కూల్ కూడా ఆలస్యంగా రావడం అంతేకాక ఏమీ కాశప్ప కు ఫిర్యాదు చేయగా పలుమార్లు హెచ్ఎం ఉషారాణికి మందలించినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని మెరుగ్గా ఉన్నాయి వారు తెలిపారు.



# రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ సేవలు అవసరం

### ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు సాకే శైలజానాథ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దేశంతో పాటు రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వాలు అస్తవ్యస్త రాజకీయాలకు తెర లేపాయని, దీంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నా వారి సమస్యలను పరిష్కరించి బాధితులను ఆదుకోవాలన్న ఆలోచన పాలకులకు లేకపోవడం దుర్మార్గపు చర్యగా, రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా ఒక కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాకారం అవుతుందని మాజీ పీసీసీ అధ్యక్షులు సాకే శైలజనాథ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి, ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ రవికృప రామానాయుడు, నియోజకవర్గ పరిశీలకులు దౌలతాపురం ప్రభాకర్, పార్టీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు దాదా గాంధీ అన్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలు షర్మిల జనవరి 28న అనంతపురం కేంద్రంగా జరిగే ఉమ్మడి జిల్లా పార్టీ సమావేశానికి వస్తున్న సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సత్యం కన్వెన్షన్ హాలులో విలేకరుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. స్వతంత్ర భారతావని తోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ నమ్మకమైన భవిష్యత్తు ఇవ్వగలిగిందని శైలజనాథ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజలు సైతం ఆదిశగా ఆలోచిస్తున్నారని అన్నారు. పాలకులు రాజ్యాంగ వ్యవస్థలను తమ గుప్పెట్లో పెట్టుకుని నియంతృత్వ, నిరంకుష ధోరణిలో పాలన సాగించే నీచ రాజకీయాలకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఇలాంటి అరాచకాలను నిర్మూలించేందుకు ఒక దిక్సూచిలా పనిచేసే గొప్ప అవకాశం కాంగ్రెస్ పార్టీకి రావడం గర్వనీయమన్నారు. అనంతపురం జిల్లా తో పాటు రాయలసీమ జిల్లాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాలకులు వారిని పట్టించుకున్న పాపాన పోలేదని చెప్పారు. రాయలసీమ జిల్లాలకు కృష్ణా జలాల సాధనలో కాంగ్రెస్ పార్టీ కృషిని ఈ సందర్భంగా మాజీ పిసిసి అధ్యక్షులు గుర్తు చేశారు. తీవ్ర వర్షాభావంతో బోర్లు ఎండి రైతులు సాగుచేసిన పంట దిగుబడులు కోల్పోతున్నారని, కళ్లెదుటే నీళ్లున్నా పంటలకు సాగునీరు ఇచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ జిల్లాల తోపాటు అనంతపురం జిల్లా పూర్తిస్థాయి నిర్లక్ష్యానికి, అన్యాయానికి గురైనట్లు పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధికి అనంతపురం జిల్లాతో కూడిన రాయలసీమ అన్ని విధాల అభివృద్ధి చెందే దిశగా ప్రణాళికలను రూపొందించుకొని కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల ఆధ్వర్యంలో జనవరి 28న జరిగే సమావేశంలో రాయలసీమలోని అంశాలు, జిల్లాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే తమ అజెండాగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతామని మాజీ పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసా రాము, డిసిసి ప్రధాన కార్యదర్శి సోనియా సీనా, అబ్బాస్, వజ్రకరూర్ పార్టీ మండల అధ్యక్షులు పందికుంట శ్రీకాంత్ వర్మ, ఉరవకొండ పట్టణ అధ్యక్షులు తాటిచెర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐని సన్మానించిన ఆగేప ట్రస్ట్ సభ్యులు

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలో గత వారం క్రితం అప్ గ్రేడ్ సీఐ నాగార్జున రెడ్డి బాధ్యతలు చేపట్టిన విషయం విధితమే. బుధవారం అనాధాశ్రమం నిర్వాహకులు ప్రసాద్ వారి సతీమణి సిఐకు పూల మాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇందులో సభ్యులు గోవిందరాజులు, శ్రీనివాసులు, ఇస్మాయిల్, కనకయ్యతో పాటు తదితరులు ఉన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని రాయల్ చెరువు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందుకు దాదాపుగా 160మంది ఈ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం 50మందిని ఆపరేషన్ ఎంపిక చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ రెడ్డి తెలిపారు వీరికి వచ్చేత బస్సు ప్రయాణం భోజన వసతి అన్ని మా తరపున నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, శేషానంద రెడ్డి, సూర్యనారాయణ, మురళి, రాము తదితరులు పాల్గొన్నారు.





## గణతంత్ర దినోత్సవం కోసం త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** ఈనెల 26వ తేదీన నిర్వహించే గణతంత్ర దినోత్సవం కోసం త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలోని పెరేడ్ గ్రౌండ్లో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్ తో కలిసి జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం కోసం సకాలంలో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పాల్గొనే అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల కోసం సీటింగ్ ఏర్పాటు, తాగునీటి సరఫరా, తదితర అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జి.వెంకటేష్, డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ బాలకిషన్, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వరరావు రెడ్డి, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిన్న చెప్పాడు.. రూ.12లక్షల చెక్కును ఈరోజు ఇచ్చారు





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల లోని ఆవులన్న గ్రామానికి చెందిన ఉప్పర నరసింహులు కొద్ది నెలల కిందట ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురవడంతో నరసింహులు తలకు దెబ్బ తగలడంతో వివిధ ఆస్పత్రిలో సుమారు లక్షల్లో డబ్బు చికిత్సకు ఖర్చువడంతో ఈ విషయాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డికి విన్నవించుకోవడంతో అనంతపురం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ గౌతమి చేతుల మీదుగా 12 లక్ష రూపాయలు చెక్కును కూతురుకు అందించడం జరిగినది. సీఎం జగన్మోహన్ రెడ్డి ఒక్కరోజులోనే 12లక్షల రూపాయలను సాయం చేశారని బాధితుడు తండ్రి నారాయణస్వామి కూతురు తెలుపుతూ అలాగే మాకు సహాయం చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డికి ఎప్పుటీకి రుణపడి ఉంటామని తెలిపారు.



## పరిటాల రవికు నివాళులర్పించిన దిసభ్య కమిటీ సభ్యులు.. కేశవరెడ్డి,ఆలం

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** స్వర్గీయ మాజీమంత్రివర్యులు శ్రీ పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి సందర్బంగా వెంకటాపురంలో పరిటాల రవీంద్ర ఘాట్ ను సందర్శించిన శింగనమల నియోజకవర్గ ద్విసభ్యకమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి , ఆలం నరసనాయుడు మరియు జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు మాజీజడ్పీటీసీ కాటప్ప రామలింగారెడ్డి పులమాలను వేసి నివాళులు అర్పించారు. అనంతరం పరిటాల నివాసం చేరుకొని కుటుంబ సభ్యులు పరిటాల సునీతని , పరిటాల శ్రీరామ్ ని మర్యాదపూర్వకంగా కలిసి సానుభూతి తెలియజేసి ధన్యవాదాలు తెలిపారు.

## ఆశ్రమంలో అన్నదానం

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని వేములపాడు రోడ్డు వద్ద నిర్వహించిన ఆగేప వృద్ధాశ్రమంలో బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆగేప ట్రస్ట్ నిర్వహణ ప్రసాద్, ఆయన సతీమణి, నిర్వాహకులు ట్రస్ట్ సభ్యులు శ్రీనివాసులు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బటన్ నొక్కుడే కానీ..
# డబ్బులు పడటం లేదు

- ఇన్నిసార్లు జిల్లాకు వచ్చి ప్రయోజనం ఏంటి?
- పోలవరం నుంచి పేరూరు ప్రాజెక్టు వరకు నీ వైఫల్యం కనిపిస్తోంది
-సొంత చెల్లెలు నీ గురించి చెబుతోంది.. ఒకసారి చూడు
-సీఎం పర్యటనపై పరిటాల సునీత ఆగ్రహం
- గేట్లు రిపేర్ చేయించలేని తోపు... ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్నారు



**రాప్తాడు, మేజర్న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఇన్నిసార్లు వచ్చినా.. ప్రజలకు కలిగిన ప్రయోజనం ఏమీ లేదని మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శించారు. రామగిరి మండలం వెంకటాపురంలో ఆమె సీఎం జగన్ ఉరవకొండ పర్యటనపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎప్పుడు వచ్చినా బటన్ నొక్కి వెళ్తారు కానీ.. ఇప్పటి వరకు అందరికీ డబ్బు పడిన దాఖలాలు లేవన్నారు. గతంలో రైతులకు సంబంధించి పంటల బీమా మా నియోజకవర్గం నుంచే బటన్ నొక్కి వెళ్లారని.. కానీ ఇక్కడ ఎవర్ని కదిలించినా డబ్బు పడలేదని అంటున్నారన్నారు. తాజాగా ఉరవకొండకు వచ్చి సీఎం జగన్ మరోసారి ఆసరా పేరుతో మహిళలకు టోకరా వేసి వెళ్లారని విమర్శించారు. డ్వాక్రా మహిళలకు సంపూర్ణ న్యాయం జరిగింది టీడీపీ హయాంలోనేనని ఆమె స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో వచ్చి ప్రజల్ని మభ్య పెట్టాలని చూస్తున్నారని.. ఆయన వైఫల్యాల్ని ప్రజలు ఇప్పటికే గుర్తించారన్నారు. పోలవరం నుంచి రాప్తాడు నియోజకవర్గంలో పేరూరు వరకు ఏ ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదని విమర్శించారు. టీడీపీ హయాంలో చంద్రబాబు రూ.804 కోట్లతో జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు ప్రాజెక్ట్ వరకు కాలువ నిర్మాణంతో పాటు పుట్టకనుమ, సోమరవాండ్లపల్లి రిజర్వాయర్లు తెచ్చారని.. అప్పట్లో తాము పనులు కూడా ప్రారంభించామన్నారు. కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రివర్స్ టెండర్ అంటూ ప్రాజెక్టును రివర్స్ చేశారన్నారు. పేరూరు ప్రాజెక్టులోకి వర్షాలు కురిసి నీరు వస్తే.. తానే తెప్పించానంటూ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. కనీసం గేట్లు విరిగిపోతే మరమ్మతులు చేయించలేని దుస్థితిలో ఈ తోపు ఎమ్మెల్యే ఉన్నారన్నారు. ఎమ్మెల్యే ఆయన సోదరులు దోపిడీలు, దౌర్జన్యాలు చేయడం, పరిటాల కుటుంబాన్ని విమర్శించడం తప్ప ఏమీ చేయరన్నారు. ఎమ్మెల్యేగా ప్రకాష్ రెడ్డి అక్రమంగా దండుకున్న భూములు వెనక్కి తీసుకొని పేదలకు పెంచుతామన్నారు. మరోవైపు జగన్ కి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ని, మీడియాను తిట్టడం తప్ప వేరే పని లేదన్నారు. ఇప్పుడు సొంత చెల్లెలు నీ గురించి, నీ చేతగాని తనం గురించి మాట్లాడుతుంటే ఏం సమాధానం చెబుతారని పరిటాల సునీత నిలదీశారు.





## పరిటాల రవి ఒక వ్యక్తి కాదు..
# ఆయన ఒక శక్తి...

మొదటి పేజీ తరువాయి

ఆయన ఒక శక్తి అని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, తెలంగాణ, లండన్ వంటి ప్రాంతాల్లో పరిటాల రవి 19వ వర్ధంతిని పెద్ద ఎత్తున నిర్వహించారు. వెంకటాపురంలో వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, టీడీపీ కార్యకర్తల నడుమ రవికి ఘనంగా నివాళు లర్పించారు. ముందుగా పరిటాల సునీత, శ్రీరామ్ తో పాటు వారి కుటుంబ సభ్యులు ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. కాసేపు అక్కడే కూర్చుని.. రవితో గడిపిన క్షణాల గురించి స్మరించుకుని ఉద్వేగానికి గురయ్యారు. అనంతరం జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు ఘాట్ వద్ద నివాళు ర్పించారు. అనంతరం వేలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని సునీత, శ్రీరామ్ ఇతర కుటుంబసభ్యులు ప్రారంభించారు. రవికి నివాళులర్పించిన వారిలో అనంత, సత్యసాయి జిల్లాల తెదేపా అధ్యక్షులు కాలువ శ్రీనివాసులు, బి కే పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న, కురుబ సవిత, నర్సానాయుడు, కేశవరెడ్డి ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు.

### పరిటాల రవి పేరు ఎప్పటికీ నిలిచే ఉంటుంది.. పరిటాల సునీత...

పరిటాల ఘాట్ వద్ద నివాళులర్పించిన అనంతరం పరిటాల సునీత మాట్లాడుతూ రవిగారు చనిపోయి 19ఏళ్లు అయిందంటే నమ్మబుద్ధి కావడం లేదన్నారు. ఆయన చేసిన కార్యక్రమాలతో ప్రజల గుండెల్లో నిలిచిపోతారన్నారు. ఎంతో మంది పుడుతారు.. చనిపోతారని.. కానీ చరిత్ర కొంత మందిని మాత్రమే గుర్తు పెట్టుకుంటుందన్నారు. అందులో ఎన్టీఆర్, పరిటాల రవి పేర్లు భూమి ఉన్నంత వరకు ఉంటాయన్నారు. ఆయన ఆశయాల్ని పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా కొనసాగిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పక్షాన ఆయన నిలబడ్డారని.. అందుకే నేటికీ ఆయన గురించి గొప్పగా చెప్పుకుంటారన్నారు. రవిగారి వర్ధంతి సందర్భంగా అనంతపురం జిల్లానే కాకుండా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలతో పాటు విదేశాల్లో కూడా సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఆయనపై చూపుతున్న ప్రేమకు వెలకట్టలేమన్నారు. మరోవైపు కొంత మంది ఆయన గురించి ఘోరంగా మాట్లాడుతున్నారని.. అసలు వారికి పరిటాల రవి గురించి ఏం తెలుసని ప్రశ్నించారు. ఇలాంటి పిచ్చి కూతలతో ఆయన చరిష్మాను ఇంచు కూడా కదల్చలేరన్నారు.

### పరిటాల రవి స్ఫూర్తితోనే ముందుకు సాగుతాం.. పరిటాల శ్రీరామ్...

పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఆయన చనిపోయి 19ఏళ్లు అయిందంటే ఆశ్చర్యంగా ఉందన్నారు. కానీ ఆ రోజు ప్రజల్లో ఏ విధంగా ఉన్నారో ఈరోజు కూడా భౌతికంగా లేకపోయినా.. అంతే చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఎన్ని రోజులు బ్రతికామన్నది కాదు.. ఎలా బ్రతికామన్నది ముఖ్యమని.. సమాజం కోసం, సమాజహితం కోసం పరిటాల రవి బ్రతికారు కాబట్టే.. ఇన్ని రోజులు ఆయన ప్రజల గుండెల్లో ఉన్నారన్నారు. అలాంటి వ్యక్తి కొడుకుగా పుట్టినందుకు గర్వంగా ఉందని.. ఆయనను తలుచుకుని ఏ కార్యక్రమం చేపట్టినా సక్సెస్ అవుతుందన్నారు. పరిటాల రవి స్ఫూర్తి, ఆత్మనే మమ్మల్ని నడిపిస్తోందన్నారు. వర్ధంతి సందర్భంగా చాలా చోట్ల రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారని.. వారిచ్చే ప్రతి రక్తపు బొట్టు రవిపై ఉన్న అభిమానాన్ని చాటుతోందన్నారు. అంతే కాకుండా చాలా మంది ప్రాణాలు నిలబెడుతోందన్నారు. పరిటాల రవి స్ఫూర్తితో ఆయన చేపట్టిన సేవా కార్యక్రమాల్ని కొనసాగిస్తామన్నారు. రక్తదానం పై ఆయన జిల్లాలో ఎంతో అవగాహన తెచ్చారన్నారు. రవి చనిపోయిన రోజు నుంచి తమను వెన్నంటే ఉంటూ నడిపిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు అంటూ శ్రీరామ్ అన్నారు.... ఈ కార్యక్రమానికి ఉమ్మడిఅనంతపురం జిల్లా గుంటూరు కృష్ణ ఏలూరు నెల్లూరు చిత్తూరు బెంగళూరు కర్ణాటక హైదరాబాద్ తెలంగాణ జిల్లాల నుంచి కూడా పరిటాల అభిమానులు వచ్చి పరిటాల రవి ఘాటుకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు ఎల్ నారాయణ చౌదరి హిందూపురం పార్లమెంటరీ రంగయ్య తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి బాలిక విద్యావంతురాలు కావాలి

## - సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలి

## - బాలికా దినోత్సవంలో సీడీపీఓ రాధిక

**కదిరి, మేజర్‌న్యూస్ :** బాలికలు తాము అనుకొన్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలంటే ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యావంతురాలు కావాలని కదిరి సీడీపీఓ రాధిక పేర్కొన్నారు. బాలికా దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణ సమీపంలోని గట్ల వద్దనున్న కస్తూరి బా గాంధీ గురుకుల పాఠశాలలో 6వ తరగతి నుండి ఇంటర్ చదువుతున్న విద్యార్థినులతో జాతీయ బాలికా దినోత్సవంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలికల చదువుకొంటే ఆ కుటుంబానికి వెలుగునిచ్చినట్లు అవుతుందని తెలిపారు. ప్రభుత్వం బాలికా విద్యను ప్రోత్సహిస్తోందని, బాలికలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే బాలికలు సంరక్షణ కోసం పభ్రుత్వం విద్యతో పాటు పౌష్టికాహారం సైతం అందజేస్తోందన్నారు. బాలికలు చిన్నతనం నుండే లక్ష్యం ఏర్పాటు చేసుకొని వెళ్తే మీరు అనుకొన్న లక్ష్యం చేరుకోవచ్చున్నారు. అలాగే సమాజంలో జరుగుతున్న సంఘటన పట్ల అవగాహన కలిగివుండాలని సూచించారు. కొత్త పరిచయాలను ఎక్కువగా నమ్మ కూడదని సూచించారు. ఆడ పిల్లల రక్షణ కోసం ప్రభుత్వం దిశా యాప్‌ను తీసుకురావడం జరిగిందని, ఏదైన ఆపద సమయంలో ఆ యాప్ ఉపయోగిస్తే మీకు ఉన్న చోటుకి పోలీసులు చేరుకొని ఆపదల నుండి మిమ్మల్ని రక్షిస్తారన్నారు. బాలికలు హక్కులు గురించి, రక్షణపై విద్యార్థినులకు వివరించారు. కార్యక్రమ అనంతరం బాలికలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత, ఎస్ఓ, ఉపాధ్యాయురాళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ మంత్రి పరిటాల వర్ధంతి వేడుకలు



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** దివంగత మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి వేడుకలను బుధవారం కదిరి పట్టణంలోని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ కార్యాల యంలో టిడిపి నాయ కులు ఘనంగా నిర్వ హించారు. పరిటాల రవి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. నాయ కులు మాట్లాడుతూ పరిటాల రవీంద్ర అనంతపురం జిల్లా లో ని పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పాటు పడ్డారని కొనియా డారు. ఆయన చేసిన అనేక సేవా కార్యక్రమాలు నేటికీ ప్రజల మదిలో చిరస్థా యిగా నిలిచిపో యాయని తెలిపారు. పరిటాల ఆశయ సాధ నకు పాటు పడతామ న్నారు. క్రమంలో మహిళా నాయకు రాలు పర్వీన్ భాను, అధిక సంఖ్యలో నాయ కులు పాల్గొన్నారు.

## నేడు క్లస్టర్ , యూనిట్, బూత్ కమిటీ కన్వీనర్లతో సమావేశం



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** నియోజకవర్గ కేంద్రమైన పుట్టపర్తి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం అన్ని మండలాలకు చెందిన క్లస్టర్ ఇన్చార్జులు మరియు యూనిటీ విద్యార్థులు, బూత్ కమిటీ కన్వీనర్లతో సమావేశం నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం 10 గంటలకు పుట్టపర్తి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు మండలాలకు చెందిన వారితో మధ్యాహ్నం మూడు గంటలకు అమడుగూరు, ఓబుల దేవర చెరువు, నల్లమాడ మండలాలకు చెందిన వారితో ఓబుల దేవర చెరువు లోని ఐటిఐ కళాశాలలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సమావేశానికి నియోజకవర్గంలోని అని మండలాలు చెందిన ప్రతి ఒక్క బూత్ కన్వీనర్, యూనిట్ ఇంచార్జ్, క్లస్టర్ ఇన్చార్జులు తప్పక హాజరుకావాలని కోరారు.

# రహదారి భద్రత మాసోత్సవాలు

## ప్రారంభించిన ఆర్డిఓ, డిఎస్పి,ఎంవిఐ

**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణం లోని వాహన దారులకు రహదారి భద్రతా పైన అవగాహన కల్పించాలనే సంకల్పంతో బుధ వారం రవాణా పోలీస్ వారి ఆధ్వర్యంలో వాహన ర్యాలీ నిర్వ హించారు. ఈ ర్యాలీని కదిరి వంశీకృష్ణ, డి.ఎస్.పి శ్రీలత, ఎంవిఐ వర ప్రసాద్ ప్రారంభించారు. వాహన దారులను ఉద్దేశించి వారు మాట్లా డుతూ ప్రమాదాల నివారణలో డ్రైవర్లదే ముఖ్యపాత్ర అని, అందరూ రహదారి సూచనలు పాటించి ప్రమాదాలు అరిక ట్టాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా లైసెన్స్ కలిగి వుండాలని, వాహనం నడిపేటప్పుడు జాగ్ర త్తగా ఉండాలని తెలి పారు. సుమారు 100 మంది డ్రైవర్లు, 50 వాహనాల ( ఆటోలు, లైట్ గూడ్స్ వాహ నాలు) తోటి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ డీఎస్పీ కార్యా లయం నుండి ప్రారంభమై జీవిమాను సెంటర్ వరకు కొన సాగించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం

## సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే...



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండలం కేంద్రం లోని ఎంపీడీవో కార్యా లయం బుధవారం నిర్వహించిన మండల స్థాయి సర్వసభ్య సమావేశంలో కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి పాల్గొన్నారు. మొదట ఎమ్మెల్యేకి ప్రజాప్ర తినిధులు, అధికా రులు గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సహ కారంతో నియోజకవర్గ వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టామ న్నారు. అందులో భాగంగా నంబుల పూలకుంట మండలా నికి సంబంధించి అనేక గ్రామాలకు అప్రోచ్ రోడ్లను నిర్మించామని, గ్రామ సచివాలయ రైతు భరోసా, వెల్నెస్ సెంటర్ల భవన నిర్మాణా లను పూర్తి చేసుకుని ప్రభుత్వ పాలనను ప్రజల చెంతకు చేర్చ గలిగామన్నారు. ఈ కార్యక్రమాలన్నీ జరిగా యి అంటే ప్రజాప్రతి నిధుల సహకారం, అలాగే ప్రభుత్వ యంత్రాంగ సహకారం ఎంతగానో ఉందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా విడుదలైన నిధులతో ప్రతి పల్లెకు కూడా ఇంటర్నల్ రోడ్డును వేసుకున్నామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతం కావడం లో మీ అందరి సహ కారం ఎంతగానో ఉంద న్నారు. కులం, మతం వర్గం అన్న భేదాలు లేకుండా కేవలం అర్హత గల ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ ఫలాలు అందించడంలో ముం దు వరుసలో ఉన్నా మన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల కాలం లో ప్రతి ఒక్కరూ కూడా సమన్వయంతో జగనన్న చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు కింది స్థాయి వరకు తీసుకెళ్లడంలో చేసిన కృషికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆదినా రాయణ, ఎంపీపీ రాము, సింగల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర రెడ్డి, తాసిల్దార్, వివిధ శాఖల అధికారులు , ఎంపీటీసీలు, సర్పం చులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నివారణకు సమన్వయంతో

# చర్యలు చేపట్టండి

## జిల్లా కలెక్టర్ అరుణ బాబు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో రవాణా, పోలీస్, మెడికల్, మున్సిపల్, ఆర్అండ్ బి, పంచాయతీరాజ్, ఎన్ హెచ్ అధికారులతో జిల్లా స్థాయి రహదారి భద్రత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత 11 మాసాలలో రహదారి ప్రమాదాల నివారణకై తీసుకున్న చర్యలు, సాధించిన ప్రగతిపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ, విష్ణు, డిటిసి కరుణసాగర్ రెడ్డిలు పాల్గొన్నారు.రోజు రోజుకి పెరుగుతున్న రహదారి ప్రమాదాలను, మరణాలను తగ్గించుటకు క్షేత్ర స్థాయిలో గ్రామాలు, మండలాల వారిగా సంబంధిత అధికారులు సమన్వయం తో భద్రతా లోపాలు గల ప్రాంతాలను గుర్తించి వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలపై ఒక సమగ్ర ప్రణాళిక తయారు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో చేయగలిగిన మరమ్మతులు చర్యలు చేపట్టి జిల్లా కార్యస్థానానికి నివేదిస్తే వాటిపై సంబందిత నేషనల్ హైవేస్, ఆర్,బి, ఇంజనీరింగ్ తదితర అధికారులతో సమీక్షించి వాటి అమలుకు ఒక కమిటీ ఏర్పాటు చేయుటకు సత్వర చర్యలు చేపడుతామన్నారు. హైవేల నందు నిరంతరము అంబులెన్స్ వెహికల్, ఒక క్రేన్ అందుబాటులో ఉండే విధంగా ఎన్ హెచ్ ఏ అధికారులు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎన్ హెచ్ 44 హైవే నందు 10 బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగిందని, పార్వతిదేవి పల్లి, ఎన్ఎస్ గేట్, సికేపల్లి కూడలి, కోన, అమ్మవారి పల్లి, పెనుగొండ కూడలి, పాలసముద్రం, కోడూరు తోపు, కోడికొండ చెక్ పోస్ట్ లలో వారం వారం సమీక్షిం చు కోవాలన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గుడ్ సమారిటన్ స్కీం కింద రహదారి ప్రమా దంలో గాయపడిన వారికి సకాలంలో గోల్డెన్ హవర్ లో ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేసి ఆసుపత్రులకు తరలించిన వారికి ప్రోత్సాహకంగా రూ.5 వేలు అందించబడుతుందని, ప్రతి పౌరుడు భాద్యతతో వ్యవహరించి ప్రమాద బాధితులకు అండగా నిలవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.క్షతగాత్రులను చేర్చిన ఆసుపత్రులలో ప్రమాద బాధితుల వివరాలు కేంద్ర ప్రభుత్వం ఎన్.ఐ.సి వరి ఐరాడ్(IRAD) యాప్ లో నమోదు చేయడం ద్వారా జాతీయ స్థాయి వరకు ఈ వివరాలు అందుబాటులో ఉంటాయని, సంబందిత వైద్యులు దీనిపై పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. జాతీయ రహదారుల్లో వాహనాల పార్కింగ్ పై దృష్టి పెట్టాలని, ఎలాంటి అనుమతులు లేకుండా రహదారుల్లో ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లను గుర్తించడంతో పాటు రహదారులను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రమాదాలను నివారించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.దేశంలో రహదారులు నిత్యం రక్తసిక్తం అవుతున్నాయని, వాహనం అదుపు తప్పడం, మాట్లాడుతూ నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టు పెట్టుకోకపోవడంతో పాటు రహదారి నిబంధనలను పాటించకపో వడం ఇందుకు ప్రధాన కారణం అన్నారు.ద్విచక్ర వాహనం నడుపుతున్న మైనర్ పిల్లలను గుర్తించి వారికి తల్లిదండ్రుల ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డా.ఎస్. వి.కృష్ణారెడ్డి, ఎంవిఐలు వరప్రసాద్, శివశంకర్,ఆర్టీసీ జనరల్ మేనేజర్ మధు,ఎస్సి పిఆర్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# సామాజిక అవగాహన పెంపొందించుకోవాలి..



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** సమాజంలోని ఆడపిల్లలందరూ సామాజిక అవగాహన పెంపొందించుకొని విద్య, ఆరోగ్యం మొదలైన రంగాలలో మరింతగా ఎదగాలని పుట్టపర్తి డిఎస్పి వాసుదేవన్ పేర్కొన్నారు. బుధవారం జగరాజుపల్లిలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో బాలల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీకుమారి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా డిఎస్పి వాసుదేవన్ మాట్లాడుతూ ఆడపిల్లల్లో సామాజిక అవగాహన పెంచి విద్యా ఆరోగ్యం మొదలైన రంగాల్లో బాలికలు మరింత చురుగ్గా ఉండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలికలు తాము అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకునే విధంగా అడుగులు వేయాలన్నారు. బాలికల సంరక్షణ హక్కులు ఆరోగ్యం, విద్య, పోషకాహారం శారీరక ఎదుగుదల తదితర వాటి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చిన్నతనం నుండే పిల్లలు ఒక నిర్దేశ లక్ష్యాన్ని ప్రణాళిక బద్ధంగా రూపొందించుకుంటే ఆ విధంగానే ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. ఈ అంశంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక చొరవ తీసుకోవాలని డీఎస్పీ సూచించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మి కుమారి మాట్లాడుతూ బాలికల సంరక్షణ వారి హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు.గతంలో ఎన్నడు లేని విధంగా సచివాలయ పరిధిలో మహిళా పోలీస్ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి శివరంగ ప్రసాద్ మాట్లాడుతూ ఒక కుటుంబంలో ఒక బాలిక విద్యావంతు రాలుగా ఉన్నట్లయితే ఆ కుటుంబానికి వెలుగునిచ్చినట్లు అవుతుందని ఆడపిల్లలు గ్రహించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలను బాలికలు సద్వినియోగం చేసుకొని,బాలికలకు సంబంధించిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన కేజీబీవీ ,మోడల్ స్కూల్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులందరూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి పిల్లలందరితోనూ సంతకాల ప్రక్రియను పూర్తి చేశారు. ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రామ్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ఖయ్యూం, డిసిపిఓ మహేష్, ఇన్స్పెక్టర్ రామయ్య, బాలికల పరిరక్షణ అధికారి నాగలక్ష్మి ,మురళి ,సునీత, రెడ్స్ సంస్థ ప్రతినిధి కొండప్ప తదితరులు పాల్గొన్నారు. ఐసిపిఎస్ సిబ్బంది ,శిశు గృహ సిబ్బంది ,కేజీబీవీ ఎస్ఓలు మరియు సిబ్బంది పలు స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

**-ఆడపిల్లను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ మండల కేంద్రంలో స్థానిక గిరిజన గురుకుల బాలికల పాటశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించడం జరిగింది. పెనుకొండ ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని డాజి శాంత లక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బాలలపై జరిగే హింసకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బాలికల విద్య యెక్క ప్రాముఖ్యత గురించి తెలపడం జరిగింది. బాలల హక్కులు మరియు బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. అతిథులు మాట్లాడుతూ సమాజంలో అమ్మాయిల పట్ల వివక్షత తీవ్రరూపం దాల్చిందని తల్లిదండ్రులు అమ్మాయిలు తక్కువ అబ్బాయిలు ఎక్కువ అనే భావన పక్కన పెట్టి ఇద్దరు సమానమే అని బావించి సరైన సహకారం అందించి ప్రోత్సహిస్తే ప్రతి రంగంలో అమ్మాయిల రాణిస్తారాణి తెలియజేస్తూ చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానశిక, శారీరక ఒత్తిడికి గురి కావడం మరియు ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలుపుతూ ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహ ప్రయత్నాలు చేయడం ఉత్తమము అని తెలియజేశారు ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100 మరియు 112 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ డాక్టర్ జి.శాంత లక్ష్మి, సూపర్వైజర్ వి.పుష్పలత, మహిళా సంరక్షణ కార్యదర్శి స్వాతి, గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఐ/సి సరోజమ్మ,, గిరి నందన్, పురుషోత్తం, గుణవతి, గీత, కృష్ణవేణి, లీలావతి, రఘు నందన్, శ్వేత, రేణుకా దేవి, మహబూబ్ ఉన్నిసా, అనిత, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిటాల రవీంద్ర విగ్రహానికి నివాళులు
## అర్పించిన బిసి సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య





**రామగిరి మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేసిన మహొన్నత వ్యక్తి మన పరిటాల రవీంద్ర అని హిందూపురం పార్లమెంటరీ అధ్యక్షుడు పేర్కొన్నారు. బుధవారం పరిటాల రవీంద్ర 19 వర్ధంతి సందర్భంగా శ్రీహరిపురంలోని పరిటాల రవీంద్ర విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం వెంకటాపురంలోని పరిటాల రవీంద్ర ఘాటుకు వెళ్లి పూలమాల వేసి నివాళు లర్పించారు. అలాగే రామగిరి మండలంలోని రామగిరి తెదేప కార్యాలయంలో కూడా పరిటాల రవీంద్ర వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు .ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, పరిటాల రవీంద్ర బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ సుధాకర్ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు రాప్తాడు టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ రాప్తాడు బీసీ సెల్ అధ్యక్షుడు చిత్తరంజన్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పేపర్ శ్రీనివాసులు మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు తదితర టిడిపి నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

## పరిటాల రవీంద్ర వర్ధంతి
# సందర్భంగా ఘన నివాళులు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** కీర్తిశేషులు మాజీ మంత్రి వర్యులు ఫ్యాక్షనిస్టుల అరాచకాలతో బలవుతున్న ప్రజల పక్షాన నిలిచి, సమాజ సమానత్వ సాధన కోసం కృషిచేస్తూ, తాను అభిమానించిన ప్రజల మధ్యనే తుది వీడ్కోలు తీసుకున్న రవీంద్ర వర్దంతి సందర్భంగా పెనుకొండ పట్టణ కేంద్రంలోని కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ రవీంద్ర చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పెనుకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పరిటాల రవి వర్ధంతి



**రొద్దం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి స్వర్గీయ పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ యన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలకు ఎన్నో రకాలుగా ఆదుకొని ఉచిత సాామూహిక వివాహాలు జరిపారని కొనియాడారు. ఆయన పేద ప్రజల గుండెల్లో చిరుస్తాయిగా నిలిచిపోయారని అన్నారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కమిటీల అధ్యక్షుడు ఈ చిన్నప్పయ్య, పార్లమెంట్ అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, మండలకన్వీనర్ నరహరి, మాజీ సర్పంచ్ అశ్వత్ నారాయణ, దాసరి రామంజి, చంద్రశేఖర్, అక్బర్,నారాయణ, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బత్తలపల్లిలో పరిటాల రవీంద్ర వర్ధంతి



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మాజీ మంత్రి, దివంగత పరిటాల రవీంద్ర వర్ధంతి వేడుకలు బత్తలపల్లిలో ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆయన 18వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక పార్టీ కార్యాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ప్రదర్శనగా వచ్చి నాలుగు రోడ్లు కూడలిలో చిత్రపటం ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలకు అడ్డువేసి ప్రజల తరఫున పోరాడిన వ్యక్తి పరిటాల రవీంద్ర అని కొనియాడారు. జిల్లాలో ప్రశాంతంగా ప్రజలు ఉన్నారంటే ఆయన చలువే అన్నారు.

**ఆర్డీటి ఆసుపత్రి వద్ద అన్నదానం..** ధర్మవరం నియోజకవర్గంలో అధ్యక్షుడు చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆర్డీటి ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోగులకు వారి బంధువులకు దాదాపు 1000 మందికి పైగా అన్న సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్రా నాగభూషణం, బోయపాటి రాము, మల్లగూరి అయ్యప్ప, నెట్టెం అశోక్, తాళ్లూరి సతీష్, సుబ్బరాయుడు,లక్ష్మినారాయణ, శీన మండల నాయకులు పాల్గొన్నారు.

# కలిప, పెద్దమంతూరు గ్రామాలలో 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలం కలిపి, పెద్దమంతూరు గ్రామ పంచాయతీలలో ఆ గ్రామ సర్పంచ్ల అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో లబ్ధిదారులకు ఆయుష్మాన్ భారత్ కార్డులను ఉజ్వల్ యువజన గ్యాస్ కనెక్షన్లను, వ్యవసాయ శాఖ తరపున రైతులకు డ్రోన్ ద్వారా మందులను పిచికారి చేయడం చూపించడం జరిగినది. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు నీరుగంటి వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎంతో దృఢ సంకల్పంతో మన ముందుకు తీసుకువచ్చి వికసిత్ భారత్ సంకల్ప యాత్రను మన గ్రామంలో నిర్వహించడానికి ముఖ్య ఉద్దేశం ఏమంటే ఇక్కడ ఉన్నటువంటి గ్రామ ప్రజలు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి పథకాలను సక్రమంగా వినియోగించుకుని వాటి ద్వారా లబ్ధి చేకూరి భారతదేశాన్ని 2047 కల్లా ప్రపంచంలో అగ్రగామి దేశంగా, వలసవాద నిర్మూలనదేశంగా వికసింప చేయాలని యాత్రను మన గ్రామాలలో నిర్వహించడం జరుగుతున్నది. కనుక సంబంధిత అధికారులను సంప్రదించి మనం ఆయా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మీ అందరికీ విన్నవించుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో కలిపి సర్పంచ్ కదిరమ్మ, సర్పంచ్ అశ్వత్తమ్మ చెరుకూరు ఎంపీటీసీ సభ్యురాలు గంగమ్మ ఈఓఆర్డి కేశవరెడ్డి, ఏపిఎం రషీద్ ఖాన్ సిఎస్డిటి పోతున్న ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్, ఏపీజీబీ బ్యాంకు అధికారులు, ఐసిడిఎస్ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, వ్యవసాయ అధికారులు , గ్రామ పంచాయతీ సెక్రటరీలు, సత్యవారే సిబ్బంది, కలిపి, పెద్దమంతూరు గ్రామ ప్రజలు, బిజెపి నాయకులు కలిపి నరసింహులు మహదేవ, నారాయణస్వామి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో ఘనంగా పరిటాల వర్ధంతి

**-టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**




**ధర్మవరం మేజర్ న్యూస్** పేదల పాలిటి ఆశాజ్యోతి పరిటాల రవీంద్ర వర్ధంతిని ధర్మ వరంలో బుధవారం ఘనంగా నిర్వహిం చారు. టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి పేదల ఆకలిని తీర్చారు. బుధవారం పార్టీ కార్యాలయంలోని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రికి వెళ్లి రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, ఎన్టీఆర్ సర్కిల్, బస్ స్టాండ్, కొత్తపేట, కదిరి గేటు, చెన్నకేశవపురం తదితర ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల రవి చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య, పరిచే సుధాకర్, భీమినేని ప్రసాద్ నాయుడు, పురుషోత్తం గౌడ్, రాంపురం షీనా,కత్తుల బాబ్జి, కొత్తపేట ఆది, గరుగు వెంగప్ప, చిగిచెర్ల రాఘవరెడ్డి,దలవాయి కుల్లయప్ప, బొట్టు కృష్ణ, వరదరాజులు, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ సమావేశం



**రోళ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శివాలయం వద్ద బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశలో పార్టీ బలోపేతం, మండల కమిటీ నియామకం తదితర వాటిపై చర్చించారు. ఈ సమావేశంలో మండల పార్టీ కన్వీనర్ డాక్టర్ గౌడప్ప,.మైనార్టీ నాయకులు అన్వర్,మండలం నుంచి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేజీబీవీలో జాతీయ బాలిక దినోత్సవం

**అగళి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో జాతీయ బాలికల



దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థినులతో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసి పలు అంశాలపై మండల విద్యాధికారులు శ్రీనివాస్ భాస్కర్,చంద్రశేఖర్ నాయుడులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలు, లింగ వివక్షను ఎదుర్కోవడం గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని వారు తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఆకతాయిల నుంచి రక్షణ పొందే విధానం పై వారు వివరించారు. ఆడపిల్లల హక్కుల గురించి చైతన్యం కల్పిస్తూ,బాలికల విద్యా ప్రాముఖ్యతను, వారి ఆరోగ్య పోషణ పై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు, వివక్ష,బాలికలపై హింస వంటి సమస్యలను, ఎదురిస్తూ విద్యార్థినులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ 1 శ్రీనివాస్ భాస్కర్, ఎంఈఓ 2 చంద్రశేఖర్ నాయుడు, పాఠశాల ప్రత్యేక అధికారిని నాగరత్నమ్మ ఉన్నారు.

## పరిటాల రవీంద్ర కు అశ్రునివాళి



**తాడిమర్రి మేజర్ న్యూస్:** పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి పురస్కరించుకుని. నిడిగల్లు సర్పంచ్ భూషణ్ ఆధ్వర్యంలో తాడిమర్రి మండలం నుండి భారీగా తెదేపా నాయకులు కార్యకర్తలు వెంకటాపురం వెళ్లారు. భూషణ్ పరిటాల రవీంద్ర గారి ఘాట్కు ఘన నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల పక్షాల నిలిచి గొప్ప ఆశయాలతో ఉన్నటువంటి పరిటాల రవీంద్ర గొప్ప నాయకుడని కొనియాడారు ఆయన మన మధ్య లేకపోవడం మన దురదృష్టకరమని అన్నారు. పరిటాల రవీంద్ర దూరమై నేటికి 19 సంవత్సరాలు అవుతున్న ఆయన ఆశయాలు ప్రజలకు చేసిన మంచి ఎన్నటికీ మరిచిపోరని అన్నారు.

## మాజీ మంత్రి పరిటాల రవికి ఘనంగా నివాళి.



**నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి పరి టాల రవి 19వ వర్ధంతి సందర్భంగా బుధ వారం మండల కేంద్రం లో టిడిపి నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. స్థానిక బస్టాండు లోని నాగల కట్ట వద్ద పరిటాల రవి చిత్రపటానికి వివిధ గ్రామాల నుంచి వచ్చి న టిడిపి నాయకులు, కార్యకర్తలు పూలమా లలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడు తూ నాడు పరిటాల రవి పేద ప్రజల కోసం చేసిన సేవలను స్మరిం చుకున్నారు. అదేవి ధంగా నేటికీ వారి కుటుంబం పేద ప్రజల కోసమే ఆరాటపడు తూ ఉన్నదని కొనియా డారు.ఈ కార్యక్రమం లో చంద్రశేఖర్ నాయు డు, వంక మద్ది నరసిం హులు, శ్రీరాముల నాయుడు,గంగ శేఖర్, రామిరెడ్డి, రవి, అజం తుల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బత్తలపల్లిలో పరిటాల రవీంద్ర వర్ధంతి



**బత్తలపల్లి, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి, దివంగత పరిటాల రవీంద్ర వర్ధంతి వేడుకలు బత్తలపల్లిలో ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆయన 18వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక పార్టీ కార్యాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ప్రదర్శనగా వచ్చి నాలుగు రోడ్లు కూడలిలో చిత్రపటం ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలకు అడ్డువేసి ప్రజల తరపున పోరాడిన వ్యక్తి పరిటాల రవీంద్ర అని కొనియాడారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రశాంతంగా ప్రజలు ఉన్నారంటే ఆయన చలువే అన్నారు. ఆర్డీటి ఆసుపత్రి వద్ద అన్నదానం.. ధర్మవరం నియోజకవర్గంలో అధ్యక్షుడు చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆర్డీటి ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోగులకు వారి బంధువులకు దాదాపు 1000 మందికి పైగా అన్న సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్రా నాగభూషణం, బోయపాటి రాము, మల్లగూరి అయ్యప్ప, నెట్టెం అశోక్, తాళ్లూరి సతీష్, సుబ్బరాయుడు,లక్ష్మినారాయణ, శీన మండల నాయకులు పాల్గొన్నారు.

## పరిటాలకు ఘన నివాళులర్పించిన బంగారు కృష్ణమూర్తి



**కదిరి, మేజర్ న్యూస్ :** రాయలసీమ ముద్దుబిడ్డ మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి పురస్కరించుకొని వెంకటాపురంలోని మాజీ మంత్రి పరిటాల రవి ఘాట్ నందు కదిరి పట్టణానికి చెందిన వాల్మీకి సంఘం, టిడిపి నాయకుడు బంగారు కృష్ణమూర్తి ఘనంగా నివాళులర్పించారు. మాజీ మంత్రి పరిటాల రవి జిల్లాలోని పేదల సంక్షేమాన్ని అభివృద్ధికి ఆయన చేసిన కృషి నేటికీ ప్రజలు మరచి పోరన్నారు. ఆయన ఎప్పటికీ జిల్లా ప్రజల మదిలో నిలిచి ఉంటారని కొనియా డారు. నివాళుల ర్పించిన వారిలో నాయకులు ఆనంద్, నరసింహులు, మోహన్, వీరనారప్ప తదితరులు పాల్గొన్నారు.

# పల్లె రఘునాథ్‌రెడ్డి పై అసమ్మతి నేతల సమావేశం



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజ కవర్గం లోని టిడిపి ఇన్చార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి పట్ల అసమ్మతి నేతలు కొండకమర్ల అల్లాబకష్ అధ్యక్షతన పుట్టపర్తి లోని శిల్పారామం లో సమావేశం ఏర్పాటు చేశారు. పుట్టపర్తి నియోజకవర్గం టికెట్టు ఆసిస్తున్న ఆశావ హులైన ఆదర్శ పాఠశాలల అధినేత పెదరా సుసుబ్రహ్మణ్యం, దళవాయి వెంకట నారాయణ, మల్లెల జయరాం,వడ్డే సిమెం ట్ పోలన్న, గంగన్న కలసి ఐక్యతగా అసమ్మతి వ్యక్తం చేశారు. పుట్టపర్తి నియోజకవర్గం టికెట్టు టీడీపీ టికెట్టు అనాదిగా అశిస్తున్న వారందరూ కలసి మనలో ఎవరికి టికెట్టు కేటాయించినా సమిష్టి గా పని చేసి అభ్యర్థి గెలుపునకు సర్వశ క్తులా కృషి చేస్తామని ఆశావహులు పేర్కొ న్నారు. మాలో ఏ సామాజిక వర్గానికి టికెట్టు కేటాయించినా అతనిని గెలిపించుకొని జాతీయ అధ్యక్షులు పాదాల చెంత ఉంచు తామని ప్రతిన బూనారు. త్వరలోనే ఆశావహు లందరూ కలసి ఒక సమూహం గా ఏర్పడి గ్రామ, గ్రామానికి వెళ్లి అన్ని సామాజిక వర్గాల నుకలుపుకొని అంద రినీ టిడిపి వైపు మళ్లిం చేలా, పార్టీకి దూరంగా ఉన్న కార్యకర్తలను దరి చేర్చుకునేలా వ్యూహాన్ని తయారు చేసుకొని 2024 సార్వత్రిక ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, పుట్టపర్తి నియోజకవర్గంలో టిడిపి జెండా రెపరె పలాడేలా శక్తివంచన లేకుం డా కృషి చేస్తా మని ఈ సందర్భంగా సమిష్టి నిర్ణయాన్ని తీసుకు న్నారు. ఈ కార్యక్రమంలో చింత మానిపల్లి లక్ష్మీపతి నాయుడు, శ్రీ సత్యసాయి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు జరిపిటి కృష్ణమూర్తి, దిగుపల్లి రఘురాం రెడ్డి, ఓడిసి మాజీ ఎంపీపీ ఇస్మాయిల్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత, వడ్డెర సంఘం జాతీయ ఉపాధ్యక్షులు పల్లపు జయచంద్ర మోహన్, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్,శ్రీ సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షుడు దండ గల మారెప్ప, వడ్డెర సంఘం యువజన అధ్యక్షులు నాగార్జున, కిషోర్ (ఎర్రబల్లి, కొత్తచె రువు) నరసింహ, రామసాగరం పెద్దన్న, ఎర్రవంక పల్లి వలిపి గంగులప్ప, గంగరాజు, ఇందుకూరిపల్లి ఉత్తన్న, సుబ్బరా యుడు, బొంతలపల్లి మాజీ సర్పంచ్ ఈశ్వ రయ్య,తదితర టిడిపి నాయకులు, అన్ని సామాజిక వర్గాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు అభినందనలు తెలిపిన డిఎం

**కదిరి, మేజర్ న్యూస్ :** ప్రతి రోజు రాత్రి, పగల అన్న తేడా లేకుండా రోజు వేలమంది విద్యా ర్థులను, ఉద్యోగులను, ప్రయాణికులను



సమ యానికి ఇంటి గుమ్మం నుండి గమ్యానికి సురక్షితంగా చేరుస్తూ ప్రయాణికుల మన్నన లు పొందుతూ సంస్థ పేరు ప్రఖ్యాతలు పెంచ డంలో డ్రైవర్ల పాత్ర అభినందనీయని కదిరి డిపో మేనేజరు బి.మైనొద్దీన్ తెలిపా రు. బుధవారం డ్రైవర్ల దినోత్సవం సందర్భ ముగా కదిరి డిపో నందు గల 197 మంది డ్రైవర్లకు పూలతో పలకరించి, కరచాల నముచేసి, వారికి ధన్య వాదములు తెలిపారు. డ్రైవర్ల జీవితంలోని ఎత్తు పల్లాలు కంటే కూడా, రోడ్డుపై ఉన్న ఎత్తు పల్లాలనే గమనిస్తూ సురక్షితంగా సుఖవంతంగా ప్రయా ణికులను గమ్యానికి చేర్చే మీ నైపుణ్యం అమోఘం,అనిర్వచనీయంమని, పండగ ప్రత్యేక బస్సు, పెళ్లి బస్సు, విద్యార్థుల బస్సు, పార్టీ మీటింగ్ బస్సు నేను సైతం అం టూ వాహనాన్ని నలు దిక్కులకు నడిపిస్తూ ఆర్టీసీ పురోగతిని నీ పురోగతిగా భావిస్తూ వృత్తే దేవంగావిధులు నిర్వహించే ఆర్టీసీ వాహన చోదకులకు అభినందనలు తెలి పారు. ఈ సందర్భము గా అసిస్టెంట్ మేనేజరు హరిమోహన్, హరిత, కంట్రోలర్ ఉత్తన్న తదితరులు ప్రతి డ్రైవర్ కు ధన్యవాదములు తెలిపారు.

## అంబేద్కర్ గురుకులంలో ప్రవేశాలకు నోటిఫికేషన్

**రొళ్ల, మేజర్ న్యూస్ :** రొళ్ల మండలం దొమ్మరహట్టి గ్రామం



సమీపంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గురుకులంలో 2024-25 వ ఏడాదికి గాను 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్స రంలో ప్రవేశలకు బుధవారం నోటిఫికేషన్ విడుదలయినట్లు ప్రిన్సిపాల్ మైలారప్ప తెలిపారు. జనవరి 25 నుండి ఫిబ్రవరి 23 వరకు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చాన్నారు. మార్చి 10న ఉదయం 5వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం ఇంటర్ తరగతులకు ప్రవేశ పరీక్షలు ఉంటాయన్నారు. ఆర్థికంగా స్తోమత లేని నిరు పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి, పరిటాల రవీంద్ర వర్ధంతి...



**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్ :** మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పరిటాల రవీంద్ర గారి 19వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ,అనంతరం జోహార్ రవన్న, పరిటాల రవీంద్ర ఆశయా లను కొనసాగిద్దాం అంటూ నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేడి నీటిలో కాలిన చిన్నారి చర్మం

**రొళ్ల, మేజర్ న్యూస్ :** మడకశిర నియోజకవర్గం రొళ్ల మండలంలోని



కొడగారిగుట్ట కాలనీలో నివాసం ఉంటున్న రంగనాథ్ నాలుగేళ్ల కుమార్తె జాను స్నానపు గదిలో చన్నీళ్లు అనుకుని వేడి నీటితో నింపి ఉన్న బకెట్లోకి అకస్మాత్తుగా కూర్చొం ది. దీంతో చర్మం కాలడంతో నీటితో నిండిన బకెట్ నుంచి బయటికి రాలేక అరుపులు చేసింది. పక్కన చిన్నారి పెద్దమ్మ స్నానం చేస్తూ ఉంది.వెంటనే గమనిచింది.కుటుంబ సభ్యుల సాయంతో ప్రైవేట్ వాహన సాయంతో రొళ్ల ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు.పరిస్థితి విషమంగా ఉండడం తో అనంతరం 108 వాహనంలో హిందూపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలియజేశారు.



## బూత్ స్థాయి అధికారులతో సమీక్ష

**రొళ్ల, మేజర్ న్యూస్ :** స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం తహసీల్దార్ హసీనా సుల్తానా బూత్ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జనవరి 25 వ తేదిన నేషనల్ ఓటర్లు డే సందర్భంగా ఓటర్లు ఓటు వినియోగించు కునేలా బూత్ స్థాయి లో కొత్త ఓటర్లకు, వృద్ధ ఓటర్లకు, అందరు ఓటర్ల కు అవగా హన కల్పించాలని తెలియజేశారు. కొత్త ఓటర్ల జాబితా బూత్ స్థాయి అధికారుల వద్ద వున్నది. అందరు పరిశీలించు కోవాలని కోరారు.

## అధికారుల తప్పిదంకు క్రీడాకారులు బలి

**రొళ్ల, మేజర్ న్యూస్:** ఆడుదాం ఆంధ్ర లో భాగంగా మండలస్థాయి లో గెలుపొందిన క్రీడాకారులను తాలూకా స్థాయి కి ఆన్లైన్ నమోదు చేయడం లో అధికారులు చేసిన తప్పిదాలకు క్రీడాకారులు బలి అయ్యారు. మండల స్థాయిలో జరిగిన బాలికల వాలీబాల్ టోర్నమెం ట్ కు కేవలం ఎం రాయపురం నుండి ఒక జట్టు మాత్రమే హాజర య్యింది.వారికి పోటీ లేకపోవడం తో గెలుపొందినట్లు ప్రకటించారు. ఆ వివరాలను వెబ్ సైట్ లో నమోదు చేయాల్సి వుండగా గ్రామ సచివాలయ సిబ్బంది చేసిన తప్పిదానికి బాలికల వాలీబాల్ జట్టు తాలూకా స్థాయిలో జరిగే క్రీడాపోటిల్లో పాల్గొనడానికి అవకాశం కొల్పయారు. దీంతో బాలికలు అధికారుల పని తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించాలన్న సంకల్పం తో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలు నిర్వహిస్తున్న మండల స్థాయి అధికారుల నిర్లక్ష్యం తో తాలూకా స్థాయికి ఎంపికైన బాలికలకు తీవ్ర అన్యాయం చేసారని బాలికల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రూ. 50 వేలు విరాళాన్ని అందజేసిన ఎమ్మెల్యే...

**కదిరి, మేజర్ న్యూస్ :** తలుపుల మండల కేంద్రంలో తలుపుల బాబా షర్ఫుద్దీన్ ఉరుసు నిర్వహణకై బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దా రెడ్డి రూ. 50 వేలు విరా ళాన్ని బాబా షర్ఫుద్దీన్ దర్గా కమిటీ సభ్యులకు అందజేశారు. ఈనెల 25 26 27 తేదీల్లో బాబా షర్ఫుద్దీన్ దర్గా ఉరుసు మహెూత్స వాలు జరగను న్నాయని, ఉరుసు మహెూత్సవంలో పాల్గొ నాలని ఎమ్మెల్యేకు కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్య క్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, దర్గా కమిటీ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పంట రుణాలు విరివిగా ఇవ్వాలి

-జిల్లా కలెక్టర్ అరుణ బాబు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** రైతులకు వ్యవసాయ పంట రుణాలు, పాడి రైతులకు విరివిగా రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ బాబు బ్యాంకర్లకు సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక ఎస్ఎల్బిసి మరియు డిసిసి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, సీఈఓ రాంప్రసాద్, ఏడిసిసి సురేఖ రాణి, ఎల్డిఎం రమణ కుమార్ లు పాల్గొన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరం నందు వివిధ బ్యాంకుల ద్వారా రైతులకు పంటల రుణాల ఆర్థిక సహాయం అందించుటకు స్కేల్ ఫైనాన్స్ నిర్ధారణ పై జిల్లా కమిటీ ఆమోదంతో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించడంపై సమావేశంలో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో 2024-25 సంవత్సరానికి సంబంధించి వరి పంటకు ఎకరాకు 47 వేలు రుణం మంజూరు చేయాలన్నారు. రాగి పంటకు రూ 22,000 లు,అదేవిధంగా వేరుశనగ పంటకు రూ 36 వేలు, అరటి మొదటి రకం 1,25,000 రెండవ రకానికి 70,000.బొప్పాయి పంటకు ఎకరాకు 80 వేలు, వంకాయ పంటకు 40 వేలు, ఉర్లగడ్డ పంటకు 50,000, ఉల్లిగడ్డ పంటకు 46000, టమోటా పంటకు 80 నుంచి లక్ష వరకు రుణం మంజూరు చేసేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు. బ్యాంకర్లు పైన నిర్దేశించిన రుణాలు రైతులకు మంజూరు చేసి వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని ఇందుకు సంబంధించి అన్ని రకాల బ్యాంకు శాఖలు అర్హత పొందిన లబ్ధిదారులకు వెంటనే రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో రీసెట్ భవన నిర్మాణం కొరకు ఒకే ఎకరం స్థలం ఇవ్వడానికి ఈ కమిటీ ఆమోదం తెలిపిందని సంబంధిత నివేదికలను సిద్ధం చేయాలని ఎల్డిఎంను ఆదేశించారు.
ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం చైర్మన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కొన్న మండలాల్లో మామిడి ప్రధాన పంటగా ఉంటుందని, రానున్న మామిడి సీజన్‌కు సంబంధించి ఉద్యానవన శాఖ అధికారులు అవగాహన సమావేశాలను నిర్వహించడం జరిగిందని, మంచి ఉత్పత్తులు సాధించి తద్వారా ఎగుమతులు చేసి మంచి ధరలు పొందేలా అవగాహన కల్పిస్తున్నారన్నారు. వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని, నానో ఎరువుల వినియోగం గురించి మరింతగా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూరానున్న సీజన్ లో మామిడి పూత మరియు నాణ్యత గల పంటకు సంబంధించి శాస్త్రవేత్తలతో కలిసి సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వాతావరణంలో మార్పులు రావడం వల్ల ఈ సంవత్సరం పూత ఆలస్యంగా రావడం జరిగిందని, రైతులు ఎటువంటి ఇబ్బంది పడాల్సిన పనిలేదన్నారు. మందు స్ప్రేయర్లు ఇతర వస్తువుల కొన్నింటికి సబ్సిడీ మీద ఇచ్చేందుకు ప్రభుత్వం మంజూరు చేసిందని వాటిని సంబంధిత రైతులు ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. మామిడికి ప్రత్యామ్నాయంగా పలు పంటలను ప్రోత్సహించడం జరుగుతుందని ఇందులో ఆయిల్ ఫామ్, కస్టర్డ్ ఆపిల్, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో, నేరేడు, స్వీట్ ఆరెంజ్, చెర్రీ వంటి పంటలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ధర్మవరం తహశీల్దార్ సస్పెన్షన్

-నిత్యం ప్రజా ప్రతినిధి సేవలో పరితపిస్తూ...
-భారీ ఎత్తున అవినీతిలో మునిగి తేలడమే కారణం
-అడ్డదిడ్డంగా వైసిపి నాయకులకు భూముల పంపిణీ
-మామూలు ఇస్తే విదేశాల్లో ఉన్న వారికి సైతం ప్రభుత్వభూములు

**ధర్మవరం మేజర్ న్యూస్ :** కర్ణుడి చావుకు సవా లక్ష కారణాలు అన్నట్లు ధర్మవరం తహశీల్దార్‌కు ఎందరో పేదల గోడు వారి ఉసురు తగిలింది. జిల్లా ఉన్నతాధికారులను సైతం లెక్కచేయకుండా ఆ ప్రజా ప్రతినిధి సేవలో పరితపిస్తూ నిత్యం ఆయన అడుగులకు మడుగులొత్తుతూ, అడ్డగోలు వ్యవహారాలలో తల దూర్చి ఎందరో పేదలకు తీవ్ర అన్యాయం చేసింది. ప్రజా ప్రతినిధి ఉచ్చులో పడి ఆమె చేసిన పాపాలు అవినీతి వ్యవహారాలు అన్ని ఇన్ని కావు. పేద సాధ అనే కనికరం కూడా లేకుండా అధికార పార్టీకి పూర్తిగా అనుకూలంగా వ్యవహరించడంతో జిల్లా అధికారుల సైతం విస్మయం చెందేలా ఆమె వ్యవహార శైలి కొనసాగుతుడడం, ఎన్నోసార్లు మందలించినా తీరు మార్చుకోక పోవడంతో సస్పెన్షన్ గురవక తప్ప లేదు. బత్తలపల్లి తహసిల్దారుగా పనిచేస్తూ ధర్మవరం ఇంచార్జ్ తాసిల్దారుగా పనిచేస్తున్న యోగేశ్వరి దేవిని బుధవారం జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



**సస్పెన్షన్‌కు కారణాలివే..**

యోగేశ్వరిదేవి బత్తలపల్లి తహశీల్దార్‌గా వ్యవహరిస్తున్నారు. ఏడాదిన్నర క్రితం ధర్మవరంలో పనిచేస్తున్న తహసిల్దార్ నీలకంఠారెడ్డి అధికార పార్టీ ఒత్తిడికి తట్టుకోలేక బదిలీపై వెళ్లిపోయారు. ఇప్పటికే ఆ ప్రజా ప్రతినిధి సేవలో పునీతమై ఆయన చెప్పినవన్నీ తూచా తప్పకుండా పాటించడంతో ధర్మవరం ఇన్చార్జ్ తహసిల్దారుగా తన పలుకుబడిని ఉపయోగించి యోగేశ్వరి దేవిని ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పటినుంచి రెండు మండలాలకు పనిచేస్తూ అటు ప్రజాప్రతినిధికి ఇటు అధికార పార్టీ నాయకులు కార్యకర్తలకు సైతం అది న్యాయమైన అన్యాయమైన అడిగింది తడవు చేసి పెడుతూ వచ్చారు. ఎన్నో అక్రమాలకు పాల్పడుతూ ఒకవైపు అధికార పార్టీకి అడుగులకు మడుగులు ఒత్తుతూ ఇంకోవైపు భారీ స్థాయిలో అక్రమార్జనకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఆ శాఖ నుంచే వ్యక్తం అయ్యాయి. ఎవరు చేసిన పాపాలు, అన్యాయాలు వారికే తగులుతాయి అన్న నానుడి కూడా ప్రస్తుతం నిజమైంది. జిల్లా కలెక్టర్‌కు తహసిల్దారు అవినీతి ఆరోపణలపై భారీ ఎత్తున ఫిర్యాదుల అందడంతో విచారించి నిజమని తేలడంతో సస్పెండ్ చేసినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి.

# అక్రమ మద్యం అరికట్టండి

-జిల్లా ఎస్పీ కే కే ఎన్ అన్బురాజన్
- జిల్లా సెబ్ విభాగంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సి.ఐ లు, ఎస్సైలతో ఎస్పీ ప్రత్యేక సమావేశం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** ఎన్నికల వేళ గట్టిగా పని చేయాలని...అక్రమ మద్యం, నగదు, బంగారు నగలు అక్ర మంగా తరలకుండా నిఘా వేయాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన బదిలీలలో భాగంగా జిల్లా సెబ్ విభాగంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సి.ఐ లు,ఎస్సైలతో ఎస్పీ గారు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. త్వరలో జరుగునున్న ఎన్నికల సందర్భంగా అప్ర మత్తంగా పని చేయాలన్నారు. కర్నాటక నుండీ జిల్లాలోకి లిక్కర్ అక్రమంగా తరలించకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ, పలువురు సి.ఐ లు, ఎస్సై లు, తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షి ఆలయానికి యునెస్కో గుర్తింపు కోసం కృషి చేస్తా

-నూతన ఆలయ కమిటీ చైర్మన్ కర్ణం రమా నందన్

**లేపాక్షి మేజర్ న్యూస్:-** లేపాక్షిని యునెస్కోలో చేర్చేందుకు ఉన్నతాధికారులతో చర్చించి డిపిఆర్ ను కేంద్ర ప్రభుత్వానికి పంపే విధంగా చేస్తానని,ఆలయ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని నూతన లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ పేర్కొన్నారు. లేపాక్షి వీరభద్రాలయం నూతన కమిటీ బుధవారం ఏకగ్రీవంగా ఎంపికైంది. ఎంపికైన ఆలయ కమిటీ సభ్యులు నరసింహమూర్తి, మంజుల, శంకరప్ప, శాంతమ్మ, సాయి లీల, నాగరాజు, రమానందన్ శ్రీ వీరభద్ర స్వామికి దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులకు వీరభద్ర స్వామి సాక్షిగా దేవాలయ శాఖ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు,ఈవో నరసింహమూర్తు లు రహస్య ఒప్పంద పద్ధతి ద్వారా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఏడు మంది సభ్యులకు గాను ఆరు మంది హాజరుకాగా అందులో రామానందన్ మిగిలిన 5 మంది సభ్యులు చైర్మన్‌గా ఎంపిక చేశారు. అనంతరం నాట్యమండపంలో కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్, ఈవో లు, చైర్మన్ తో పాటు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రామానంద్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం దొరకడం పూర్వజన్మ సుకృతం అని భక్తులకు మరింత సౌకర్యార్థం అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిచి లేపాక్షి ఆలయ ఘనతను మరింత వైభవోపేతంగా ఉండేలా కృషి చేస్తానన్నారు, లేపాక్షిని యునెస్కోలో చేర్చేందుకు చర్యలు



తీసుకుంటానని ఆయన అన్నారు.అనంతరం ఆలయం నుండి బస్టాండ్ వరకు ద్విచక్ర వాహన ర్యాలీతో ఆలయ కమిటీ చైర్మన్ రమానందుతో కలిసి సభ్యులు ర్యాలీగా బస్టాండ్ వరకు వచ్చారు.అనంతరం డాక్టర్ అంబేద్కర్, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజ సేవకుడు కరణం రమా నందన్ అనేక పురాతన దేవాలయాలను అభివృద్ధి చేశాడని,ఆయనకు ఇలాంటి బాధ్యత ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు అంజన్ రెడ్డి,వైకాపా నాయకులు వేణుగోపాల్ రెడ్డి,బిసలమానేపల్లి సర్పంచ్ నాగేంద్ర, గోపాలకృష్ణ, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షుడు రమేష్ రెడ్డి, బోర్ల అంజన్ రెడ్డి, సిరాజ్,సయ్యద్ నిసార్,థామస్,టైలర్ మూర్తి,అనిల్ అభిమానులు ,వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాజులపల్లి రిజర్వాయర్‌కు
# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దుద్దుకుంట



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్..** సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రైతు సంకల్ప పాదయాత్రలో భాగంగా గాజులపల్లి రిజర్వాయర్ కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ 864 కోట్లతో 193 చెరువులు నింపుతూ, రిజర్వాయర్ల పనులను ప్రారంభిస్తున్నామన్నారు. ఈ రిజర్వాయర్కు 0.5టీఎంసీ నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. రిజర్వాయర్ ద్వారా ఈ చుట్టుపక్కల దాదాపు 10 గ్రామాల రైతులకు ఉపయోగపడుతుందన్నారు.
ప్రాజెక్టును ఒక సంవత్సరంలో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రిబోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, ఎంపీపీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ కెసి.రంగన్న, కన్వీనర్లు నర్సారెడ్డి, రంగారెడ్డి, మండల కోఆప్షన్ నెంబర్ మాబు, నిడిమామిడి సర్పంచ్ లతా బాలు, నాయకులు నారాయణరెడ్డి, మాధవ రెడ్డి, చెరువు భాస్కర్ రెడ్డి, కృష్ణ నాయక్, రాష్ట్ర మహిళా కార్యదర్శి సాయిలీల , జడ్పిటిసి లక్ష్మీనరసమ్మ,కౌన్సిలర్ లక్ష్మీదేవి, కన్యాకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా కాదు..
# ఇది టోకరా..



- మహిళల మాంగల్యాలు తెంచిన జగన్ రెడ్డి
-ఇచ్చేది గోరంత... దోచేది కొండంత
- పెనుకొండ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బికే పార్థసారథి

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** ఆసరా కాదు, ఇది టోకరా, మహిళల మాంగల్యాలు తెంచిన జగన్ రెడ్డి అని పెనుకొండ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా రుణమాఫీ, పసుపు కుంకుమ ద్వారా చంద్రన్న పాలనలో కోటిమంది మహిళలు ఒక్కొక్కరు సమానంగా రూ.20వేలు లబ్ధిపొందారు. జగన్ రెడ్డి పాలనలో ఒక్కొక్క మహిళ పొందిన లబ్ధి రూ.15 వేలకు తగ్గిపోయింది. ఈ రకంగా 50 లక్షలమంది డ్వాక్రా మహిళలకు జగన్ రెడ్డి టోకరా వేశారు. నేడు రాష్ట్రంలో కోటీ 14 లక్షలమంది డ్వాక్రా మహిళలుంటే 79 లక్షలకే కుదించారు. ఈ రకంగా 35 లక్షలమందికి మొండిచేయి చూపారు. మద్యం రేట్లు మూడు రెట్లు పెంచి రూ. 2 లక్షల కోట్ల విలువ గల నాశిరకం మద్యం అమ్మారు. భార్యాబిడ్డలు తినాల్సిన మందు బాబుల కష్టార్జితాన్ని మద్యం ద్వారా జగన్ రెడ్డి దోచుకుతింటున్నాడు. నాశిరకం మద్యంతో 35 లక్షలమంది ఆరోగ్యాలు నాశనం చేశాడు. అందులో 30 వేల మంది అకాలమృత్యువాత పడ్డారు. నాశిరకం మద్యం ద్వారా మహిళల మాంగల్యాలు మంటగలుపుతున్నాడు జగన్ అన్నారు. చంద్రన్న అధికారంలోకి వచ్చి ఉంటే మొదటి ఏడాది నుంచే 3 వేల ఇళ్లు ఇచ్చి ఉండేవారు. వాయిదాల వల్ల ఒక్కో అవ్వాతాత రూ.30వేలు నష్టపోయారు. పెళ్లి కానుకల రద్దు వల్ల కఠిన నిబంధనల వల్ల పేదింటి ఆడపిల్లలకు తీరని నష్టం చేశారు. అంగన్వాడీల జీతాలు చంద్రన్న రూ.6,300 పెంచగా జగన్ పెంచింది కేవలం రూ. 1000 మాత్రమే. మరోవైపు 2014 ఏప్రిల్ 1 నాటికి డ్వాక్రా సంఘాల ఎన్.పి.ఏలు 10.33 శాతం (ఎస్ఎల్‌బిసి-182) ఉండగా 2019 ఏప్రిల్ 1 నాటికి 1.56 శాతానికి తగ్గించిన ఘనత చంద్రబాబుది(ఎస్ఎల్‌బిసి 206). కానీ జగన్ రెడ్డి 18 శాతం అంటూ నిస్సిగ్గుగా రోత రాతలు రాయిస్తోంది వాస్తవం కాదా అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలపై జరిగే నేరాల్లో 3వ వంతు ఆంధ్రప్రదేశ్ లోనే జరుగుతున్నాయి. దిశా చట్టం ప్రచారార్భాటానికే పరిమితమైంది. మహిళలపై నేరాల పెరుగుదలకు జగన్ నాశిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ కూడా కారణాలుగా ఉన్నాయి. జాతీయ కుటుంబ, ఆరోగ్య సర్వే లెక్కల ప్రకారం రాష్ట్రంలో 15 నుంచి 19 ఏళ్ల మధ్య ఉన్న 12.6% బాలికలు గర్భం దాల్చుతున్నారు. ఈ దారుణాల్లో దేశంలోనే ఏపీ మూడో స్థానంలో ఉంది. ఇండియా టుడే సర్వే ప్రకారం ఏపీలో 1,33,447మంది వ్యభిచారకూపంలో చిక్కుకున్నారు. ఈ అమానుషాల్లో ఏపీ దేశంలోనే రెండో స్థానంలో ఉంది. మహిళా సంక్షేమ కోతల వల్లే ఈ స్థితి వచ్చింది. అయినా మహిళలను బాగు చేశాను, మహిళలను ఉద్ధరించాను అని జగన్మోహన్ రెడ్డి చెప్పుకోవడం మోసకారితనమే అని విమర్శించారు. ఈ సందర్భంగా కన్వీనర్లు రవిశంకర్, సిద్ధ లింగప్ప, నరహరి, చిన్నప్పయ్య, రొద్దం నరసింహులు, అశ్వత్త నారాయణ, హుజూర్, జావీద్, వెంకటరమణ నాయక్, రంగనాథం, కొండాపురం శంకర, జానకి, నాని, నంజుండ, ధోని లక్ష్మీనారాయణ, వెంకటగిరి పాలెం నాగేంద్ర, రాము, మనిరెడ్డి,కసప్ప, ఆదినారాయణ, తోటగేరి శివ, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిటాల రవీంద్ర చిత్రపటానికి ఘనంగా నివాళులు



**శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మేజర్ న్యూస్**
శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో రాయలసీమ ముద్దు బిడ్డ పేదప్రజల కోసం నిరంతరం పరితపించే ప్రజా సేవకులు సమాజ సమానత్వ సాధనే ఊపిరిగా జీవించి ఆఖరి శ్వాస విడిచేవరకు ప్రజాసేవలో తరించిన అమరజీవి.. లిరాష్ట్ర మాజీ మంత్రివర్యులు కీ.శే పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా పరిటాల రవీంద్ర చిత్రపటానికి నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు అనంతరం ఈ సందర్భంగా స్థానికంగా బుధవారం నాడు పత్రిక ముఖ్యంగా ఆయన మాట్లాడుతూ... స్వర్గీయ పరిటాల రవీంద్ర ఉమ్మడి ఏపీ రాజకీయాలలో మరిచిపోని నాయకుడని పరిటాల రవీంద్ర ఆగస్టు 30 ఆయన పుట్టిన రోజు 1958లో పుట్టిన రవి జనవరి 24న 2005లో దారుణ హత్యకు గురయ్యారని తెలుగుదేశం పార్టీలో కీలకమైన నాయకుడిగా ఎదిగారని ఒక సామ్రాజ్యాన్ని సృష్టించారని పరిటాల పేరు ఓ బ్రాండ్ గా మార్చేసిన ఘనత రవిదేనని ఆయనతో పాటు అనుచరుడిగా పేరు పొందిన చమన్ ఇప్పుడు లేడని రవి పుట్టింది అనంతపురం జిల్లా రామగిరి మండలం వెంకటాపురలోనని, పరిటాల రవి తండ్రి పరిటాల శ్రీరాములు ప్రజా నాయకుడని ఆనాడు భూస్వాముల చేతుల్లో ఉన్న బంజరు భూములను సాధారణ రైతుల కోసం పంచి పెట్టారని ఆయన కూడా ప్రత్యర్థుల చేతుల్లో హత్యకు గురయ్యారని శ్రీరాములు జీవిత కథ ఆధారంగా శ్రీరాములయ్య సినిమా తీశారాని ఎన్. శంకర్. వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మ రక్త చరిత్ర పేరుతో పరిటాల రవీంద్ర పేరు మీద చిత్రం తీశారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్‌కు శుభాకాంక్షలు



**-తెలిపిన వైసిపి నాయకులు**

**లేపాక్షి మేజర్ న్యూస్:**-మండల కేంద్రమైన లేపాక్షి లోని ప్రపంచంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ దుర్గా వీరబద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా నియమితులై బుధవారం నాడు ప్రమాణస్వీకారం చేసిన కరణం రమా నందన్ ను పలువురు మండల వైయస్సార్సీపి నాయకులు ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ గా ఎంపికైనందుకు చాలా సంతోషమని ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని యునిస్కో గుర్తింపు తెచ్చే విధంగా లేపాక్షి ఘనతను చాటి చెప్పే విధంగా పర్యాటకులకు భక్తులకు మరింత సౌకర్యార్థం గా తీర్చిదిద్దాలని ఆలయ రథోత్సవాలు లాంటి పండుగలు ఆలయ కీర్తిని చాటి చెప్పే విధంగా వైభవోపేతంగా నిర్వహించాలని నిరంతరం ఆయనకు తోడుండి అభివృద్ధి కి తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. వైస్ ఎంపీపీ అంజన రెడ్డి,లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ, పులమతి అశ్వర్థనారాయణ, వైసిపి నాయకులు నారాయణప్ప, జెకె ప్రభాకర్ స్వామి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### జగనన్నకు స్వాగతం పలికిన
## గిరిజన నేత పాలే జయరాం నాయక్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలోని ఉరవ కొండ పర్యటనకు రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చిన నేపథ్యంలో గోరంట్ల మండల జడ్పిటిసి, రాష్ట్ర గిరిజన సంఘం నాయకులు, జిల్లా పరిషత్ అభివృద్ధి కమిటీ మెంబర్ పాలే జయరాం నాయక్ మర్యాదపూర్వ కలసి పలు విషయాలపై ముఖ్యమంత్రితో చర్చించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన సందర్భంలో ఇద్దరమధ్య ఆసక్తికర విషయాలు చర్చకు రావడం విశేషం. పెనుగొండ నియోజకవర్గం పార్టీ అభ్యర్థి రాష్ట్రమంత్రి ఉషశ్రీ చరణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పాలే జయరాం నాయక్ కు జగన్మోహన్ రెడ్డి సూచించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాలే జయరాం నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గిరిజనులు వైసీపీ అండగా ఉన్నారని 2024 లో సైతం మరోసారి మీతో ముఖ్యమంత్రి చేసుకుంటామని రాష్ట్రంలోని గిరిజనులకు సముచిత స్థానం కల్పించేలా కృషి చేయాలని గుత్తి వద్ద ప్రతి ఏడాది జరిగే సేవాలాల్ వేడుకను ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటిస్తే గిరిజనులు మీకు రుణపడి ఉంటారని పాలే జయరామ్ నాయక్ కోరారు.

### ఆలయ కమిటీ చైర్మన్‌గా
## నియమించినందుకు కృతజ్ఞతలు

**- లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్**



**హిందూపురం మేజర్ న్యూస్:**-హిందూపురం పట్టణంలోని వైయస్సార్సీపి కార్యాలయంలో సుప్రసిద్ధ లేపాక్షి శ్రీ దుర్గా పాపనేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కరణం రమానందన్ బుధవారం సాయంత్రం హిందూపురం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపికా ని మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ కమిటీ చైర్మన్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమానందన్ మాట్లాడుతూ దీపికమ్మ సహాయ, సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు శివ,పార్వతీ నాగరాజు,మల్లికార్జున గౌడ్, చిలమత్తూరు ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, లేపాక్షి వైస్ ఎంపీపీ అంజిన రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పరిటాల రవీంద్ర వర్ధంతి



**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో కదిరి నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధ వారం పరిటాల రవీంద్ర చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా మంత్రిగాను, జిల్లాలో బడుగు బలహీన వర్గాలకు, తెలుగుదేశం పార్టీకి ఆయన చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డిశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుంచే నాగేంద్ర ప్రసాద్, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, జనసేన ఎంపిటిసి అమర్ కార్తికేయ, దుగినేపల్లి శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బాలప్ప, మహిళా అధ్యక్షురాలు తోట సరోజమ్మ, మాధవరెడ్డి, జరిపిటి రవి, వేణు గోపాల్, ఓబులేసు, రమణ, పక్కిర్ సాబ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైస్సార్సీపీ నాయకుల విస్తృత స్థాయి సమావేశం



రొళ్ల, మేజర్ న్యూస్ : మడకశిర ఆర్ అండ్ బీ బంగ్లా లో గురువారం ఉదయం 10 గంటలకు మడకశిర నియోజకవర్గం పరిశీలకులు పోకుల అశోక్ కుమార్ అధ్వర్యంలో నియోజక వర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప అధ్యక్షతన మడకశిర నియోజ కవర్గం వైస్సార్సీపీ విస్తృత స్థాయి సమావేశం జరుగును.కావున అగళి మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ప్రజా ప్రతినిధులు ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు ,వార్డు మెంబర్లు ,జేసిఎస్ ఇంచార్జ్, కార్పొరేషన్ డైరెక్టర్లు, సింగల్ విండో అధ్యక్షుడు, మండలంలోని డీలర్లు, ఎండి ఆపరేటర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారతులు ,సోషల్ మీడియా కన్వీనర్, కో కన్వీనర్లు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయ కర్త ఈర లక్కప్ప కోరారు.

## పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి కార్యక్రమంలో టీడీపీ నాయకులు



రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలానికి చెందిన టీడీపీ నాయకులు కీర్తిశేషులు మాజీ మంత్రివర్యులు పరిటాల రవీంద్ర గారి 19వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమం అనంతపురం జిల్లా వెంకటాపురం గ్రామంలో బుధవారం జరిగింది.వర్ధంతి కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కుంచిటీగా వక్కలిగా సాధికార సమితి అధ్యక్షులు వి యం పాండురంగప్ప, మాజీ ఎమ్మెల్యే ఈరన్న, జిల్లా కార్యదర్శి రవి భూషణ్ స్వామి మాజీ ఎంపీపీ అశ్వత్ నారాయణ, మాజీ కన్వీనర్ రామాంజనేయులు, రమేష్, కెంపాన్నా, కెంచప్ప తదితరులు పాల్గొన్నారు

## టిడిపి కార్యాలయంలో పరిటాల వర్ధంతి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆత్మకూరు మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో పేదల బడిహీన వర్గాల ఆరాధ్య దైవము కీర్తిశేషులు పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల రవి చిత్రపటానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు టిడిపి నాయకులు చేపట్టారు. వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్లు పలమాసి సూర్యనారాయణ, అనుమప్ప చౌదరి, పిల్లల వేణుగోపాలు, వెంకటనారాయణ, హిందూపురం పార్లమెంటరీ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, ఆత్మకూరు మండల తెలుగు యూత్ అధ్యక్షులు అందుకే ఆనంద్, హిందూపూర్ పార్లమెంట్ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు గుద్దుల వెంకటేష్,ఆత్మకూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బొమ్మయ్య, మహిళ ప్రధాని కార్యదర్శి పెద్ద లక్ష్మీదేవి, చెన్నమ్మ, మంద నరసింహులు, రాప్తాడు నియోజకవర్గం వాల్మీకి బోయ సాధికార కమిటీ అధ్యక్షులు కందులు ఓబుళపతి, ఉపాధ్యక్షులు తలారి సాకే బ్రహ్మ, టీజీ రాందాసు, ఆదిప్ప, అక్కులప్ప, గుజ్జుల రవి,హరిజన మల్లన్న, ఉష, చికెన్ వల్లి, టీ బాబా, మంగళ ఆనంద్, మాల హనుమంతు, వడ్డే సద్దానప్ప, పోతన్న, పి కొత్తపల్లి ఉమాపతి, వెంకటేష్, రవీంద్ర, అనీఫ్, డి సుధాకర్ , తెలుగుదేశం కుటుంబ సభ్యులు కార్యకర్తలు మహిళలు పరిటాల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## తరిమెలలో సిపిఐ నూతన గ్రామ కమిటీ ఎంపిక

శింగనమల మేజర్ న్యూస్ : శింగనమల మండల పరిధిలోని తరిమెల గ్రామంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తరిమెల రామాంజనేయులు ఆధ్వర్యంలో బుధవారం సిపిఐ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పార్టీని బలోపేతం చేసేందుకు నూతన శాఖలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పార్టీకి శాఖలు పట్టుకొమ్మల్లాంటివని తద్వారా పార్టీ బలపడుతుందన్నారు, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు, అనంతరం శాఖ కార్యదర్శిగా బి,స్వరనాగప్ప సహాయ కార్యదర్శిగా ఏ రాజగోపాల్ ను కమిటీ సభ్యులుగా వజ్రగిరి, శేషానంద రెడ్డి, నగేష్,నరేష్, అనిల్, సంజప్ప,చంద్రుడు, సూర్యనారాయణ, కురువ భాస్కర్, నల్లప్ప, చంద్రఓబుల్ రెడ్డి, గంపన్న,మబ్బు ఆనంద్ నాగేంద్ర, మహబూబ్ బాషా రాము, నాగరాజు, నారాయణస్వామి తదితరులను ఎన్నుకున్నారు.



## బీసీలకు అవకాశం ఇస్తే హిందూపురం పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తా : బంగారు కృష్ణమూర్తి



నల్లమాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పార్టీ కృషి చేయడం జరి గిందని, హిందూపురం పార్లమెంటు స్థానం బీసీలకు కేటాయిస్తే పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బంగారు కృష్ణమూర్తి తెలిపారు. నల్లమాడ మండలంకు చెందిన ఆయన ప్రస్తుతం కదిరి పట్టణంలో నివాసం ఉంటున్నాడు. మేజర్ న్యూస్ తో ఆయన మాట్లాడుతూ వాల్మీకి సంఘం నాయకులు మాట్లాడుతూ పార్టీ స్థాపించినప్పటి నుంచి బోయ వాల్మీకులు తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం పనిచే యడం జరుగుతుం దన్నారు. ఈ క్రమం లోనే కదిరి, పుట్టపర్తి, హిందూపురం, పెనుగొండ, మడకశిర, ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాలలో బోయ వాల్మీకులకు మంచి పట్టు ఉందనే పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ వ్యవస్థా పకుడు నందమూరి తారకరామారావు పార్టీ స్థాపించినప్పటి నుంచి ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ల సూచనల మేరకు హిందూపురం పార్లమెంట్ సెగ్మెంట్లలో పర్యటించి తమ సామా జికవర్గంతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఓసి నాయ కులతో కలిసి గెలుపు నకు కృషి చేయాలని నాయకులు పేర్కొ న్నారు. నల్ల మాడ మండలానికి చెందిన బోయ వాల్మీకి సంఘం నాయకులు పుట్ల రవీంద్ర, బడవాం డ్లపల్లి, చంద్రవంకర కుంట రమణ, సుధాకర, రమణ , కేశవ,తదితరులు పేర్కొన్నారు. బంగారు కృష్ణమూర్తి అనేక సామాజిక సేవా కార్యక్ర మాలు నిర్వహించి నట్లు పేర్కొన్నారు. అంతే కాకుండా కదిరి లో నరసింహ స్వామి దేవాలయం సమీపం లో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని అన్నా క్యాంటీన్ గత సంవ త్సరం డిసెంబర్ నెల నుంచి ప్రారంభించి ఇప్పటివరకు అన్న దాన కార్యక్రమం నిర్వ హించడం జరుగు తుందన్నారు. బడుగు బలహీన వర్గాలు ఎవరికైనా ఏదైనా సమస్య వస్తే అక్కడికి వెళ్లి సమస్య పరిష్క రించే ఎందుకు కృషి చేయడంతో పాటు తమ వంతు న్యాయం చేయడం జరుగు తుం దన్నారు. సామాజిక సేవ కార్యక్రమాలు చేసే వ్యక్తికి టికెట్ కేటాయిం చాలని నారా చంద్ర బాబు నాయుడుకి, లోకేష్ బాబుకి వారి విజ్ఞప్తి చేశారు. బోయ వాల్మీకులకు బీసీలు తరఫున అవకాశం వస్తే బంగారు కృష్ణ మూర్తి పేరును పరిశీ లించి బోయ వాల్మీకి న్యాయం చేయాలని వారు కోరారు.

## ప్రయాణాలలో ఆర్టీసీ డ్రైవర్ల పాత్ర కీలకం..



పుట్టపర్తి మేజర్ న్యూస్: విధి నిర్వహణలో ప్రయాణికులను సురక్షితంగా తీసుకెళ్లే క్రమంలో ఆర్టీసీ డ్రైవర్ల పాత్ర ఎంతో కీలకమని జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన్ తెలిపారు. డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం పుట్టపర్తి బస్ స్టేషన్ లో పలువురు బస్సు ప్రయాణికుల ఆధ్వర్యంలో డ్రైవర్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రీజినల్ మేనేజర్ మధుసూదన్ తో పాటు అసిస్టెంట్ మేనేజర్ ఉషారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లు హనుమన్నాయక్, రామన్న లకు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా ప్రజా రవాణా అధికారి మధుసూదన్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న డ్రైవర్లతో పాటు ఇతర ఉద్యోగులు, సిబ్బంది కూడా అహర్నిశలు ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ డిపోలు, యూనిట్ల పరిధిలో అన్ని జిల్లాల్లోని ఆర్టీసీ డ్రైవర్లకు కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆర్టీసీ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో పుట్టపర్తి బస్ స్టేషన్ డ్రైవర్ల దినోత్సవం నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారిని గమ్యానికి చేర్చే క్రమంలో డ్రైవర్లు సురక్షితంగా డ్రైవింగ్ చేస్తున్నందుకు గాను వారి సేవలను గుర్తించి నేడు డ్రైవర్ల దినోత్సవం నిర్వహించుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఆర్టీసీ ప్రయాణం అంటే ప్రజలకు ఒక భరోసా, నమ్మకం అని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల డ్రైవర్ల పనితీరు వల్లనే ఇది సాధ్యమవుతున్నదని అన్నారు. ప్రభుత్వంతో పాటు ఆర్టీసీ సంస్థ లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరి కృషి వల్లనే ఆర్టీసీ సంస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తూ తమ సంస్థ దిన దినాభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు.ఆర్టీసీ డ్రైవర్లు క్రమశిక్షణ కలిగి తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, ప్రయాణికుల అవసరాలను గుర్తించి ప్రయాణించే సమయంలో వారికి తోడ్పాటు సహకారాలు అందించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అకౌంట్స్ సూపరిటె%శీ%డెంట్ జిఆర్కె రెడ్డి, డిపిటివో, ఉద్యోగ సిబ్బంది మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాలూకా సహా అధ్యక్షులు ఫక్రోద్దిన్, ఉమ్మడి జిల్లా వికలాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జింకల రామన్న పాల్గొన్నారు.



### వైవీబీ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో

## డేగల క్రిష్ణమూర్తి జన్మదిన వేడుకలు

శింగనమల మేజర్ న్యూస్ :

అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి జన్మదిన వేడుకలు పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు వై వి బి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో విజయవాడలోని బాలోత్సవ భవన్ లో బుధవారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డేగల కృష్ణమూర్తి కి శాలువా పూలహారాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు, మునిరెడ్డి, సుబ్బారామయ్యచింతకాయల ముత్యాలు, గల్లా తిమోతి, వానపల్లి ముత్యాల రావు ప్రతాప్ నాయుడు, ఇస్మాయిల్ గోనుగుంట్ల భూషణ్, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యవర్గం పాల్గొన్నారు.

### పరిటాల ఘాటు వద్ద నివాళులర్పించిన రామగిరి టిడిపి నాయకులు



రామగిరి మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 19 వర్ధంతి సందర్భంగా రామగిరి మండలం వెంకటాపురంలో ఆయన ఘాటుకు ఘన నివాళులర్పించారు మండల కన్వీనర్ సుధాకర్ టీడీపీ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు సత్య సాయి జిల్లా ఎస్సీ అధ్యక్షుడు సుబ్బరాయుడు మండల ఉపాధ్యక్షుడు గ్రామ కమిటీ అధ్యక్షులు పేపర్ శ్రీనివాసులు శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు గుర్రం శ్రీనివాసులు పూజారి అక్కులప్ప టిఎన్యుసి రాప్తాడు ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన జనసేన మండల అధ్యక్షుడికి పత్తి చంద్రశేఖర్ ఆర్థిక సాయం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం జనసేన ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ మరోసారి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన ఆమడుగు జనసేన మండల అధ్యక్షులు వలసపల్లి ఆంజనేయులు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న వెంటనే పత్తి చంద్రశేఖర్ ఆంజనేయులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఫోన్ ద్వారా తిరుపతి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఆపదలో ఉన్న జనసైనికులకు అండగా నిలిచేందుకు పత్తి చంద్రశేఖర్ రూ. 25000 లుడాక్టర్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాబు చేతుల మీదుగా వలసపల్లి ఆంజనేయులు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆంజనేయులు కుటుంబానికి జనసేన పార్టీ అండగా నిలుస్తుందని ప్రతి చంద్రశేఖర్ భరోసా ఇచ్చారు.

యుటిఎఫ్ నాయకులకు

# ముందస్తు పోలీసు నోటీసులు

సత్యసాయి జిల్లా పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్



పాత పెన్షన్ సాధనకై ఈనెల 28న చలో విజయవాడ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన మేరకు ఆ కార్యక్రమంలో పాల్గొనరాదని జిల్లాలో ముందస్తుగా నాయకులకు పోలీసులు ముందస్తు నోటీసులు అందజేశారు. బుధవారం యూపీఎఫ్ జిల్లా కార్యదర్శులు శివ కందుకూరి, లక్ష్మీనారాయణ లకు అలాగే నాయకులు బాబయ్య కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా శివ కందుకూరి మాట్లాడుతూ, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని బకాయిలు వెంటనే చెల్లించాలని ఒకటవ తేదీనే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న విజయవాడ కార్యక్రమం చేపట్టామన్నారు. అయితే ప్రభుత్వం పోలీసులు ద్వారా ఉద్యమాన్ని అణచివేయడానికి చర్యలు చర్యలు తీసుకుంటుందన్నారు. ఉద్యమాన్ని అణచాలని చూస్తే మరింత ఉధృతంగా పోరాటాలు చేయక తప్పదని హెచ్చరించారు. తమ న్యాయమైన డిమాండ్లను పలుమార్లు అధికారుల దృష్టికి తెచ్చిన పట్టించుకోలేదన్నారు. దీంతో చలో విజయవాడ కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. అయితే పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రభుత్వం ఎక్కడికక్కడ ముందస్తు నోటీసులు ఇచ్చి అడ్డుకోవడం తాము ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా చేపట్టిన ఉద్యమాలను అణసివేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బడుగుల వెన్నుదన్ను.. రవన్న

ముదిగుబ్బలో మాజీ మంత్రి పరిటాలరవి వర్ధంతి కార్యక్రమం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** భూస్వామ్య వర్గాల అరాచకాలకు ఎదుర్కొ నడానికి ఆయుధం చేపట్టిన, ప్రజాస్వామ్య విధానంలో సమాజ పురోభివృద్ధి కోసం , తను నమ్మిన సిద్ధాం తాల కోసం ప్రాణాల ర్పించిన, పేదల పాలిటి పెన్నిధి పరిటా ల రవి అని మండల టిడిపి కన్వీనర్ ప్రభా కర్ పేర్కొన్నారు. బుధ వారం స్థానిక బస్సు షెల్టర్ వద్ద పరిటాల రవి 19వ వర్ధంతి నీ ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వెనకబడిన అనంత పురం జిల్లాలో నాటి భూస్వాములు కొనసా గిస్తున్న అరాచకాలు, దౌర్జన్యాలకు ఎదురు నిలచి సాయుధ మా ర్గంలో వారి ఆగడాల ను ఎదుర్కొన్నా రన్నారు. సాయుధ మార్గాన్ని విడిచి జనజీవన స్రవంతిలో చేరి ప్రజాస్వామ్య విధానములో శాసన సభ్యుడిగా ఎంపికై జిల్లా వ్యాప్తంగా అభి వృద్ధికి సంక్షేమానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. రాయల సీమ జిల్లాలలో తెలుగుదేశం పార్టీకి ప్రతిరూపంగా నిలిచి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం అందరూ కృషి చేద్దామన్నారు. అనంతరం చిత్రప టానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం భారీగా పరిటాల రవి స్వగ్రామం వెంకటాపు రంలో నిర్వహిస్తున్న వర్ధంతి వేడుకలకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి రైతు విభాగ కార్యదర్శి రమేష్ బాబు, పట్టణ అధ్యక్షులు మనోహర్, తుమ్మల సూరి, ఆనందు, సూర్య శేఖర రాజు, మహబూబ్ పీరా, అనీఫ్, తదిత రులు పాల్గొన్నారు.

# ప్రొద్దుతిరుగుడు పంట పరిశీలన

నల్లమాడ, మేజర్ న్యూస్ :

కదిరి డివిజన్ పరిధిలో 110 ఎకరాల్లో ప్రొద్దు తిరుగుడు పంటను సాగు చేసి నట్లు కదిరి సత్యనారాయణ తెలిపారు. బుధవారం మండలం లోని రెడ్డిపల్లి రెవిన్యూ గ్రామ పరిధిలోని నేరాలవంక తండాలో ప్రొద్దు తిరుగుడు పంటను పరిశీలించారు. ప్రస్తు తం పంట మొగ్గ దశలో ఉందని, ఈ సమయం లో గింజల్లో నూనె శాతం కొరకు గంధకం ఎరువును వాడాలని, ఎకరానికి 10 కిలో గంధకాన్ని జిప్స%శీ%, బోరాక్స్ 2 గ్రా.. లీటర్ నీటికి కలిపి పైరు పూత దశలో పువ్వు తడిచేలా పిచికారీ చేయాలన్నారు. తేలిక పాటి నేలల్లో 8-10 రోజుల వ్యవధిలో తడులు పెట్టాలని, మొగ్గ తొడిగే దశ, పూవు వికసించే దశ మరియు గింజ కట్టే దశలు నీటి తడులకు కీలకమైనవని రైతు లకు వివరించారు. నెక్రొసిస్, ఆల్టర్నేరియా ఆకుమచ్చలు, బూడిద తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి జి. సుమతి, రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

తనకల్లు, మేజర్ న్యూస్ :

మండల పరిధిలోని కొక్కంటి జిల్లా పరిషత్ హైస్కూల్, తనకల్లు కస్తూర్బా గాంధీ బాలి కల పాఠశాలలో ఐసి డిఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ గంగ రత్నమ్మ, ఎంపీపీ వైవి కౌసల్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపి ఓ గంగరత్నమ్మ మాట్లాడుతూ ఆడపిల్ల ల్లో సామాజిక అవగా హన పెంచి విద్యా, ఆరోగ్యం మొదలైన రంగాల్లో బాలికలు మరింతగా చురుగ్గా ఉండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలికల సంరక్షణ హక్కులు, ఆరోగ్యం, విద్య, పోష కాహారం శారీరక ఎదుగుదల కు, ఆడ పిల్లల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించ వలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎంపీపీ వైవి కౌసల్య మాట్లాడు తూ ఒక కుటుంబంలో ఒక బాలిక విద్యావం తురాలు గా




ఉన్నట్ల యితే ఆ కుటుంబానికి వెలుగునిచ్చినట్లు అవుతుందని ఆడపిల్లలు గ్రహించా లన్నారు. ఈ కార్య క్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు లక్ష్మీదేవి, జయమ్మ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ అమిదాబి, కొక్కంటి హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సుబహనుల్లా, ఉపాధ్యాయులు రమణా రెడ్డి, అంగన్వాడి కార్యకర్తలు వెంకట లక్ష్మి ,భాగ్యమ్మ, గంగరత్న, శోభన, ఆదిలక్ష్మి, వెంకటమ్మ, కె.వి.రమ, మంజుల, హేమలత, నాగలక్ష్మి, నాగరత్నమ్మ నూరిత, రాజేశ్వరి, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి వైద్య సిబ్బందికి భోజన వసతి ఏర్పాటు



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని కదిరి ఏరియా ఆసుపత్రి నందు బుధవారం మధ్యాహ్నం మజీద్ ఈ గౌసియా, అబ్దు ముస్తఫా మిలాద్ కమిటీ 200 మందికి భోజన వసతిని ఏర్పాటు చేశారు. అల్లా పేరిట, మహ మ్మద్ ప్రవక్త దీవెనలు కోరుతూ నిర్వహిం చినట్లు తెలిపారు. భోజనం వసతిని ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హుస్సేన్, అలా చాలా లక్ష్మి లు అభినంద నలు తెలియజేశారు. కార్యక్రమంలో అవసే, అయూబ్, అర్బాజ్, పై రోజ్ ఖాజా, అమీర్, హన్సు, గౌస్, తదిత రులు పాల్గొన్నారు.

## ఉరుసు మహోత్సవానికి పవన్ కుమార్ రెడ్డి విరాళం



**కదిరి, మేజర్ న్యూస్ :** తలుపుల మండల కేంద్రంలో నెల 25, 26 ,27 తేదీల్లో నిర్వహించే హజరత్ బాబా షర్ఫుద్దీన్ ఉరుసు మహోత్సవం పాల్గొనా లని టిడిపి నాయ కులు పవన్ కుమార్ రెడ్డికి బుధవారం ఆహ్వాన పత్రికను దర్గా కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగానే ఉరుసు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చాలని రూ. 30వేలు ను కమిటీ సభ్యులకు పవన్ కుమార్ రెడ్డి అందజేశారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా మొదటి బహుమతి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి కుంటెమ్మ అంకాలమ్మ జాతర అంగరంగ వైభవంగా భక్తాదుల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు చెన్నకేశవరెడ్డికి స్వాగతం పలికి సన్మానించారు. అందులో భాగంగానే రాతి దూల పోటీలు ప్రతి సంవత్సరం మాదిరిగాని ఈ సంవత్సరం కూడా పోటీ నిర్వహించారు. అందులో మొదటి బహుమతి రూ.50వేలు ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి సొంత నిధులతో అందించడం జరిగినది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల కోసం ఏ పనైనా చేయడానికి ఎప్పటికీ వెనుకాడనని, ప్రాణం ఉన్నంతవరకు నా నియోజకవర్గం మంచికి పని చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జోజోడే కుమార్, రామచంద్ర, సుంకన్న, ఆలయ కమిటీ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, భక్తాదులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పట్టు రైతులు, రీలర్లు సమ్మె విరమణ

**రొళ్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా పట్టు రైతులు, రీలర్లు గత 8 రోజులుగా చేసిన నిరవధిక సమ్మె ను బుధవారం విరమిం చారు.రైతులకు, రీలర్లకు ఆంధ్రప్రదేశ్ పట్టు రైతుల, రీలర్ల సంఘం తరుపున పాల్గొన్న రైతులు, రిలార్లకు ధన్యవాదములు తెలిపారు.హిందూపురం నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయ కర్త దీపిక పట్టు రైతుల శిబిరానికి విచ్చేసి పట్టు రైతుల, రీలర్ల సమస్యలను ప్రభత్వం దృష్టికి తీసుకెళ్లి ఇన్సెంటివ్ మొత్తాన్ని ఇప్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం ద్వారా తాత్కాలికంగా సమ్మెను విరమించినట్లు తెలిపారు.రైతులకు రీలర్లకు రావాల్సిన ఇన్సెంటివ్ బకాయిల చెల్లింపుకై ఈనెల 23 తేదీన ఉరవకొండ సభలో హిందూపురం, పెనుకొండ, పుట్టపర్తి, ఉరవకొండ అధికార పక్ష అభ్యర్థులు... రైతుల, రీలర్ల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా స్పందించా రని త్వరలో ఈ సమస్య పరిష్కరించాడానికి కృషి చేస్తామని ధర్నాను విరమించవలసిందిగా సీ ఎం కోరడం వల్ల వారి హామీ మేరకు రైతులు, రీలర్ల సంఘం ధర్నా, బంద్ తాత్కాలికంగా విరమిచినట్లు తెలిపారు.ఈ సమస్య పరిష్కారం కాకపోతే రైతులు, రీలర్ల సంఘాలు పునరాలోచిస్తామని తెలియజేశారు.నేటి నుండి రైతులకు ఇబ్బందులు కలగకుండా రాష్ట్రం లోని అన్ని మార్కెట్లు యథా విధంగా పనిచేస్తాయన్నారు.రైతు లందరూ హకరించవలసిందిగా కోరారు.

# పేదల పెన్నిధి ఆర్డిటి సంస్థ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** కరువుకు నిలయమైన అనంతపురం జిల్లాలో పేదల పెన్నిధి ఆర్ డి టి సంస్థ అని ఎమ్మార్పీఎస్ రాయలసీమ అధికార ప్రతినిధి అక్కులప్ప మాదిగ పేర్కొన్నారు. స్పెయిన్ దేశస్తులు, అనంతపురం జిల్లాకు చెందిన పలువురు మంగళవారం సాయంత్రం కుందుర్పి మండలం నుండి మరథాన్ ను ప్రారంభించి బుధవారం మధ్యాహ్నానికి బత్తలపల్లి మండలం వీన్సెంట్ ఫెర్రర్ గాట్ వరకు చేరుకుంది. ఈ సందర్భంగా విన్సెంట్ ఫెర్రర్ సమాధికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మారథాన్ ముగింపులో ఎమ్మార్పీఎస్ రాయలసీమ ప్రతినిధి అక్కులప్ప మాదిగ పాల్గొని ఆర్డిటి సంస్థ వ్యవస్థాపకులు వీన్సెంట్ ఫెర్రర్ సతీమణి అన్నే ఫెర్రర్, డైరెక్టర్ మంచు ఫెర్రర్, విశాల ఫెర్రర్ లను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ కరువు, పేదరికంతో విలవిలలాడుతున్న అనంతపురం జిల్లాలో ఆర్డిటి సంస్థ పేదలకు పక్కా గృహాలు, వారి పిల్లలకు చదువులు, రైతులకు విత్తనాలు ఉచితంగా అందించడంతోపాటు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతుందని కొనియాడారు. ఆర్డిటి సంస్థ అనంతపురం జిల్లా పేద ప్రజల పెన్నిదని తెలిపారు.





## టిడిపి,జనసేన కూటమి అధికారంలోకి వస్తే

### మహిళల ఆర్థికా అభివృద్ధికి సంక్షేమ పథకాలు

### జనసేన మహిళా నేత పెండ్యాల శ్రీలత

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమిని గెలిపిస్తే మహిళల ఆర్థిక అభివృద్ధికి మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడతామని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత పేర్కొన్నారు. బుధవారం ఆమె అనంతపురం రూరల్ మండలంలోని రుద్రంపేట పంచాయతి సైపుల్లా కాలనీలో 13వరోజు మహిళలతో మాటామంతి కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలతో మమేకమై మాట్లాడుతూ జనసేన టీడీపీ పార్టీలతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని జగన్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి దేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా మన రాష్ట్రాన్ని నిలిపాడని యువతకు ఉద్యోగాలు కూడా లేవని కనుక ప్రతి ఒక్కరూ జనసేన టీడీపీ పార్టీలకే ఓటు వేయాలని కోరుతూ ఉమ్మడి పార్టీల మేనిఫెస్టో లోని ముఖ్యంశాలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15వేళ రూపాయలు దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు 20లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలను వివరిస్తూ ఉమ్మడి ప్రభుత్వ స్థాపనకు తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప మండలంలో వైసీపీ నుంచి టిడిపిలోకి కొనసాగుతున్న వలసలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలం రామసాగరం గ్రామంలో వైసీపీ నుంచి టిడిపి లోకి 15కుటుంబాలు అనంతపురంలోని ఎమ్మెల్యే కేశవ్ ఇంటిలో పయ్యావుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది. చేరిన వారికి పయ్యావుల శ్రీనివాసులు కండువాలు వేసి టిడిపి పార్టీలోకి ఆహ్వానించారు. వైయస్సార్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరిన నాయకులు వెన్నపూసల గోవర్ధన రెడ్డి, వెన్నపూసల హనుమంతు రెడ్డి, వెన్నపూసల సంజీవ రెడ్డి, వెన్నపూసల అనిల్ రెడ్డి, ఉత్తిలి రాములు, కుమ్మేత హనుమంతు రెడ్డి, గొల్ల సురేష్, వడ్డే నారాయణస్వామి, ఏ దివాకర్ రెడ్డి, వెన్నపూసల భాస్కర్ రెడ్డి తదితర కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. టిడిపిలోకి చేరిన నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు నచ్చక తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నామని, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ గారితోనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అందువలన తెలుగుదేశం పార్టీలోకి రావడం మాకు సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎర్రే గౌడ్, శంకరప్ప, నారాయణస్వామి, రామ్ మోహన్, అశోక్, జి. ఎర్రిస్వామి, సంజీవ నాయకులు పాల్గొన్నారు.



## ఆర్థిక బకాయిలు చెల్లించేంతవరకు పోరాటం

### యుటిఎఫ్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:**

ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన అన్ని రకాల బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లించే వరకు తమ పోరాటం ఆగదని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య హెచ్చరించారు.బుధవారం సాయంత్రం అనంతపురము పట్టణంలో ఉపాధ్యాయ భవనము నుండి యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ అప్రజాస్వామిక, అహంకార పూరిత, నిరంకుశ వైఖరులను వ్యతిరేకిస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల అండదండలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి ఉద్యోగుల పట్ల అప్రజాస్వామికంగా, అహంకారపూరితంగా, నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము అధికారంలోకొస్తే ఉద్యోగుల పక్షపాతిగా ఉంటామని, ఉద్యోగుల అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఈ నాలుగున్నరేళ్ళ కాలంలో ఉద్యోగులను అన్ని రకాలుగా వంచించారన్నారు. మనం అధికారంలోకి వచ్చిన వారం రోజుల లోపల సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి గారు దాని స్థానంలో జిపిఎస్ అనే అతి దుర్మార్గమైన విధానాన్ని తీసుకురావడం మాట తప్పి ఉద్యోగ ఉపాధ్యాయులను వంచించడం కాదా అని విమర్శించారు. రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న సొమ్ములను సైతం రాష్ట్ర ప్రభుత్వం తమ అవసరాలకు మళ్ళించిందని ఆరోపించారు. ఉద్యోగులకు తెలియకుండా ఉద్యోగుల సొమ్మును కాజేసిన ప్రభుత్వంగా జగన్మోహన్ రెడ్డి సర్కార్ చరిత్ర కెక్కిందన్నారు. ఉద్యోగులకు తెలియకుండా ఉద్యోగుల సొమ్మును వాడుకునే హక్కు ఈ ప్రభుత్వానికి ఎవరిచ్చారని ఆయన నిలదీశారు. ఉద్యోగులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఏపీజిఎల్ఐ సొమ్ము నుండి తమ పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, గృహ నిర్మాణాల ఖర్చుల కోసం దరఖాస్తు చేస్తే, రుణ చెల్లింపుల కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూడాల్సి వస్తున్నదన్నారు. పెండింగ్లో ఉన్న డిఏ లను విడుదల చేయాలని, ఉద్యోగుల అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. లేనిపక్షంలో తమ పోరాటం మరింత తీవ్రతరమవుతుందని ఆయన హెచ్చరించారు. జనవరి 31 నుండి ఫిబ్రవరి 3 వరకు జిల్లా కేంద్రంలో రిలే దీక్షలు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రమణయ్య జిల్లా సహాధ్యక్షులు రామప్ప, సరళ జిల్లా కార్యదర్శులు సంజీవ్ కుమార్ శేఖర్ ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవేంద్రమ్మ, మోడల్ స్కూల్ నాయకులు శివానంద, అనంతపురం కార్పొరేషన్ నాయకులు ఆదిశేషయ్య ,శ్రీనివాసులు, నాగేంద్ర ,మల్లికార్జున వివిధ మండలాల నాయకులు హెంద్రీ వీరేశ్వరాచారి, పవన్ కుమార్ చంద్రమోహన్ లక్ష్మీదేవి, దివాకర్ ,దస్తగిరి ,రఘు నాగరాజు ఉమాపతి, పుల్లయ్య ,ఇక్బాల్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.





## ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి చంద్రన్నతోనే సాధ్యం

### – టిడిపి నాయకులు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం నేత నారా చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని పలువురు తెలుగుదేశం నాయకులు బుధవారం నాడు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బాబుషూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమం మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంత రాయచౌదరి కోడలు ఉన్నం వరలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇల్లులు తిరుగుతూ ప్రతి ఇంటికి చీరలు పంచుతూ టీడీపీ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. రైతులగోడు పట్టని జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదాం, రైతుల భవిష్యత్తు చంద్రబాబు బాధ్యత రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటువేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఈ కార్యక్ర మంలో మండల టీడీపీ మాజీకన్వీనర్ కర్తనపర్తి రామాంజ నేయులు, మాజీ జెడ్పిటిసి మల్లికార్జున, ఓబులేసు, చిరంజీవి, జిల్లా తెలుగు యువత కార్యదర్శి రామమూర్తి నాయుడు, మాజీ సర్పంచ్ చిత్రలింగ, మాజీ కో–ఆప్షన్ తాయిర్, మాజీ ఎంపీటీసీ ఈరన్న, యువరాజు, వీరాంజి, రామకృష్ణ, కుందుర్పి మాజీ ఉపసర్పంచ్ నారాయణ స్వామి, రాజప్ప, అల్లపూరామయ్య, రామాంజినేయులు, శ్రీనివాసులు, బి నాగేంద్ర, కుమార్ తదితరులు పాల్గొన్నారు.







## శ్రీ సుగ్గలమ్మ ఊరుదేవరకు పలువురిని ఆహ్వానించిన కన్వీనర్ ఎం.వన్నూరు స్వామి

**డి హిరేహల్, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలో హెచ్ సిద్దాపురం గ్రామంలో సుగ్గలమ్మ దేవాలయం ఊరుదేవర పూజకు ఆహ్వానిస్తూ మండల కన్వీనర్ ఎం వన్నూరు స్వామి అనంతపురం పట్టణం నందు పార్లమెంట్ సభ్యుడు తలారి రంగయ్య, అర్బన్ శాసన సభ్యులు అనంత వెంకటామిరెడ్డి, ఎపిఐఐసి ఛైర్మెన్ రాయదుర్గం నియోజక వర్గం వైసిపి సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి, పెనుకొండ శాసన సభ్యులు మాలగుండ్ల శంకర నారాయణను మర్యాద పూర్వకంగా కలిసి డి.హిరేహాల్ మండలం పరిధిలోని హెచ్ సిద్దాపురం గ్రామము నందు ఈ నెల 31న జరిగే శ్రీ శ్రీ శ్రీ సుగ్లమ్మ అమ్మవారి దేవస్థానం ఊరు దేవర కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మరెడ్డి, సర్పంచ్లు శ్రీనివాసులు రెడ్డి, మల్లికార్జున, కల్యం నాగరాజు, ఎంపీటీసీ సభ్యులు కల్యం సురేష్, వైసిపి నాయకులు గొల్ల సురేష్, పాటిల్ సందీప్ గౌడ, తొండే వెంకటేశ్, వార్డ్ కౌన్సిలర్ శివ తదితరులు పాల్గొన్నారు.





# పరిటాల రవీంద్రకు ఘన నివాళి














# బీసీలపై కపట ప్రేమ చూపిస్తున్న జగన్‌రెడ్డి

## అధికార పార్టీపై నిప్పులు చెరిగిన మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేందర్ గౌడ్

**అనంతపురం, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో బీసీ జైహో కార్యక్రమాలు చేపట్టాలని చంద్రబాబునాయుడు ఆదేశించారు. అందులో భాగంగానే గుంతకల నియోజకవర్గం పామిడి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేందర్ గౌడ్ ఆదేశాల మేరకు జయహో బీసీ కార్యక్రమం బుధవారం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో బీసీలను తీవ్ర అన్యాయం చేయడమే కాక బీసీలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక్క కార్పొరేషన్‌లో కూడా కనీసం కుర్చీ లేకుండా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిది కేవలం జగన్మోహన్ రెడ్డి బీసీలపై కపట ప్రేమ చూపిస్తూ అవమాన పరుస్తున్నారు. అందుకోసమే మనందరికీ న్యాయం జరగాలంటే తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ రాష్ట్రంలో ఎక్కడైనా అభ్యర్థులు ఉంటే వారిని అఖండ మెజార్టీతో గెలిపిస్తే సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుంది. అప్పుడు జగన్మోహన్ రెడ్డిని వారి నాయకులను జైలుకు పంపడం ఖాయమన్నారు. ఎందుకంటే బీసీల కొరకే తెలుగుదేశం పార్టీని స్థాపించిన మహానుభావుడు నందమూరి తారక రామారావు అడుగుజాడల్లో నడుచుకున్నటువంటి మాజీ ముఖ్యమంత్రి చాలా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో బీసీ కులాలకు ఎస్టీలకు పెద్ద



పెద్ద వేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందుకోసమే మరలా 2024లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కావాలంటే ప్రతి ఒక్కరూ బీసీ కార్యకర్త నాయకుడు మహిళలు సైనికుడల పని చేస్తే మన రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని జితేందర్ గౌడ్ తెలియజేశారు. ఏది ఏమైనా రాష్ట్రం ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు మహిళలకు వ్యాపారస్తులకు తీవ్ర అన్యాయం చేశారు. అందుకోసమే మనమందరం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిగా ఉండు పని చేస్తే 2020లో అధికారం రావడం ఖాయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.